VISALAANDHRA, VIJAYAWADA Phone No 376

700275

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ • మే 21 1959 • గురువారం [సంచిక 41

6 పేజీలు 6 నయాపైసలు రిజిష్టరు నెం. 193

నేడే చూడండి!
వరలక్ష్మి పిక్చర్సు వారి
వీరభాస్కరుడు
కె.వి.యస్.శర్మ, బాలకృష్ణ, పేకేటి, కన్నాంబ
రేలంగి, రాజనాల, యస్.వరలక్ష్మి, సూర్యకాంతం, సూర్యకళ

10th Phenominal Week!
విజయవాడ - శ్రీ లీలామహల్‌లో
సిసిల్ బి డిమిల్లీస్
దిటెన్ కమాండ్ మెంట్స్
THE TEN COMMANDMENTS
రోజూ 2 ఆటలు * సా॥ 6; రాత్రి 9-45
24 వ తేదీ ఉదయం 9 గంటలకు ఆట కలదు.
[illegible] టిక్కెట్లు లభించును.
మిత్ర, కుటుంబ సమేతముగా నేడే చూడండి

'స్కూళ్ళ మూసివేతలో ఎక్కువమంది మేనేజర్లు చేరకపోవచ్చు'

ఢిల్లీ పత్రికాగోష్ఠిలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఆశాభావం

ఎట్టి అవాంతర పరిస్థితినైనా తన ప్రభుత్వం ప్రశాంతంగా ఎదుర్కొనగలదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 20

కేరళ రాష్ట్రంలో తలపెట్టిన పాఠశాలల మూసివేత ఉద్యమంలో కొద్దిమంది పాఠశాల మేనేజర్లు మాత్రమే పాల్గొంటారనీ, ఆ ఉద్యమంలో కాంగ్రెసుపార్టీకి చెందిన మేనేజర్లలో ఎక్కువమంది పాల్గొనకుండా ఉంటారని తానాశిస్తున్నానని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు ఢిల్లీలో పత్రికాగోష్ఠిలో చెప్పారు.

కేరళ పరిస్థితిని కేంద్ర ప్రభుత్వానికి నివేదించడానికి, ఆయన ఢిల్లీ వచ్చారు. పత్రికా గోష్ఠిలో ఆయన యింకా ఈ విధంగా చెప్పారు:

ప్రభుత్వ పాఠశాలల, ఇతర పాఠశాలల కార్యక్రమాన్ని సాగనీయకుండానూ, పాఠశాలల మూసివేస్తే ఆ ఉద్యమ నిర్వాహకులు చేసే దౌర్జన్య పూరిత పికెటింగును నివారించే సమస్య కేరళ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే తక్షణ సమస్యన్నారు.

జూన్ 1 న 7 వేల పాఠశాలలు తెరుస్తారు.

ప్రస్తుతం కేరళలో పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నాయన్నారు. కాని ప్రతిపక్షాల ఎత్తులు గనుక గమనించినట్లయితే, వారు సృష్టించే పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తన యావచ్ఛక్తినీ వినియోగించవలసిన పరిస్థితి ఏర్పడవచ్చునన్నారు.

ఆ పరిస్థితిలో, డిఫెన్స్ చట్టాన్ని అమలు పరిచే సమస్య లేదన్నారు. ఆ పరిస్థితి నెదుర్కొనేందుకు సైన్య సహాయాన్ని అర్థించే అవకాశం చాలతక్కువన్నారు.

శాంతిభద్రతల సమస్యలో కేంద్ర ప్రభుత్వం నుండి తమ ప్రభుత్వం కోరేదేమిటని ఆయనను ప్రశ్నించారు. శాంతిభద్రతల సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యంత సన్నిహిత సహకారం అవసరమని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రశ్న: కేరళ ప్రభుత్వం ఎడ కేంద్ర ప్రభుత్వం స్నేహ భావంతోనే ఉందా?

జవాబు: కేంద్ర ప్రభుత్వం స్నేహ భావంతోనే ఉంది. ఆ ప్రశ్న పదేపదే అడుగుతారెందుకు?

ప్రశ్న: గతంలో కేంద్రానికీ, మీ ప్రభుత్వానికి సంబంధాలు స్నేహపూర్వకంగానే ఉన్నాయని చెప్పారు. కేరళపై ఈ మధ్య ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనానంతరం కూడ, పరిస్థితి అదేవిధంగా ఉందా?

జవాబు: కేరళపై ప్రధాని నెహ్రూ ప్రకటనవలన రెండు ప్రభుత్వాల సంబంధాలేమీ చెడిపోలేదు.

ప్రశ్న: కాంగ్రెసు పార్టీకి చెందిన పాఠశాల మేనేజర్లలో ఎక్కువమంది ఉద్యమంలో పాల్గొనరని దేనిని ఆధారం చేసుకుని మీరు గట్టిగా చెబుతున్నారు?

జవాబు: ఈ మధ్య జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశం తర్వాత, కాంగ్రెసు విధానంలో మొగ్గు వచ్చింది.

ప్రశ్న: ఆ మొగ్గు ఏ వైపు?

జవాబు: మంచితత్వంవైపు.

ఇంతవరకూ విద్యాచట్టం అమల్లోకి తీసుకు రాలేదు. నిబంధనలు తయారు చేసినతర్వాత, ఆ చట్టం ఈ నెలాఖరుకు అమల్లోకి వస్తుందన్న ఆశాభావాన్ని నంబూద్రిపాద్ వ్యక్తం చేశారు.

కేరళ భవన ఆవరణలో ఉన్న వేప చెట్టుక్రింద ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ పత్రికా గోష్ఠి జరిపారు. పాఠశాల మూసివేత ఉద్యమంపై కేరళ ప్రభుత్వం ప్రచురించిన కరపత్రాలను సమాచార కార్యాలయోద్యోగి విలేఖరులకందించారు.

ఆ కరపత్రంలో, అనేక వార్తా పత్రికల ప్రకటనలు, ప్రతిపక్ష నాయకుల ఉపన్యాసాలు ఉదహరించబడ్డాయి. కేరళలో ప్రస్తుతం సాగుతూన్న ఉద్యమం విద్యా చట్టంపైనగానీ, ఆ చట్ట నిబంధనలపైనగానీ కాదని, అది ప్రజాస్వామికంగా ఎన్నుకోబడిన ప్రభుత్వంపై సాగే ఉద్యమమనీ ఆ కరపత్రంలో వర్ణించబడింది.

ఇంకా ఆ కరపత్రంలో ఈవిధంగా ఉంది:

కేథలిక్కు చర్చి, నాయరుసంఘానికి చెందిన పాఠశాలలను మూసివేయాలనే ప్రతిపాదన, రాష్ట్రంలో అరాచకత్వాన్ని సృష్టించడానికి నాంది తద్వారా కేంద్రప్రభుత్వం జోక్యం కల్పించుకుని రాష్ట్రపాలనను కేంద్రం తీసుకోవడానికి మార్గం ఏర్పరచడానికి ఇది పథకం అని ఉంది.

ప్రశ్న: పంజాబులో, శాసనసభ చేసిన చట్టానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఉద్యమం ప్రారంభించారు కదా. మరి కమ్యూనిస్టుల రాష్ట్రంలో, ఒక శాసనంపై జరిగే ఉద్యమాన్ని మీరు ఖండిస్తున్నారుగదా? ఈ రెంటినీ మీరెలా సమన్వయపరుస్తారు?

జవాబు: శాంతియుతమైన ఆందోళనకు నేను వ్యతిరేకిని కాను. చట్టవిరుద్ధమైన, దౌర్జన్య పూరిత ఆందోళనకు నేను వ్యతిరేకిని.

ప్రశ్న: ప్రతిపక్షంగా వ్యవహరించడానికి, అన్ని పార్టీలకు ఒకే రకమయిన ప్రవర్తనల నిబంధన తయారు చేయడానికి కమ్యూనిస్టుపార్టీ యిష్టపడుతుందా?

జవాబు: ఒకే రకమైన ప్రవర్తన నిబంధనల భావం తన వ్యక్తిగత అభిప్రాయమనీ, దానిని ఒక్క కమ్యూనిస్టు పార్టీ మాత్రమే ఆచరణలో పెట్టాలన్నది సాధ్యంకాని పని అన్నారు. కాంగ్రెసు పెద్దసంస్థ కాబట్టి, ఈ విషయంలో అది చొరవ తీసుకోవాలని నంబూద్రిపాద్ చెప్పారు.

బ్యాంకుఉద్యోగులసమస్యపై త్రైపాక్షిక సమావేశం

పాల్గొనటానికి బ్యాంకు ఉద్యోగుల సంఘం సంసిద్ధత

న్యూఢిల్లీ, మే 19

బ్యాంకు ఉద్యోగుల సర్వీసు పరిస్థితులనూ, వేతనాలను నిర్ణయించేందుకు భారత ప్రభుత్వం ఎటువంటి త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేసినా, ఆ సమావేశంలో పాల్గొనడానికి, అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘ కేంద్రకమిటీ నిర్ణయించింది.

గత మార్చిలో జరిగిన త్రైపాక్షిక సమావేశానికి, ప్రభుత్వం అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య వారిని ఆహ్వానించింది. సమాఖ్యవారిని ఆహ్వానించినందుకు నిరసనగా ఈ సంఘంవారా సమావేశంలో పాల్గొనలేదు. బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య నామమాత్రపు సంస్థఅని, ఈ సంఘంవారు మొదటినుండీ తెలియజేస్తున్నారు.

మూడురోజులుగా కేంద్ర కమిటీ సమావేశంజరిపింది. ఐక్యటసంఘ కార్యదర్శి ప్రభాత్ కార్ (యం. పి) పత్రికా గోష్ఠిలో ఈక్రింది ప్రకటనచేశారు.

ఈ సంవత్సరం మార్చి నెలాఖరుతో సవరించిన శాస్త్రిఅవార్డు కాలం పూర్తి అయింది. అందువలన, బ్యాంకుఉద్యోగుల భావిపనిపరిస్థితులను, వేతనాలను చర్చించే ఆవశ్యకత ఏర్పడిందన్నారు.

సంఘసూచనల ప్రకారం, దేశమంతటా బ్యాంకు ఉద్యోగులు అవార్డు సమాప్తమైనట్లుగా రెండునెలల నోటీసులు అన్ని బ్యాంకులకూ యిచ్చారు. ఈ నోటీసుల నకళ్ళను ప్రభుత్వానికి పంపారని చెప్పారు.

తమ కోర్కెలను పరస్పర సంప్రదింపులద్వారా పరిష్కరించాలని 50 వేలమంది బ్యాంకు ఉద్యోగులు వ్యక్తిగతంగా కార్మిక మంత్రికి లేఖలను వ్రాశారన్నారు.

1957 - 58 సంవత్సరాల బోనస్ విషయంకూడ, ట్రిబ్యునల్‌కు పంపాలనీ, బ్యాంకు కంపెనీల చట్టంలో 10వ సెక్షను సవరణ విషయంపై అడ్జుడికేషన్‌కు పంపాలని కేంద్ర కమిటీ కోరిందన్నారు.

ప్రభుత్వం ఈ వివాదాన్ని సుప్రీం కోర్టుకు పంపిన దానిలో, నిర్దిష్టంగా సంవత్సరాలను పేర్కొనకుండా గందరగోళ పర్చిందని ఆయన విమర్శించారు.

సుప్రీంకోర్టు తీర్పు గురించి ప్రస్తావిస్తూ, బ్యాంకు కంపెనీల చట్టంలో 10 వ సెక్షను సవరించేటపుడు, గతం నుండి వర్తించే విషయాన్ని ప్రభుత్వం చెప్పలేదన్నారు. అందువల్ల 1957 పూర్వం బోనస్ విషయం అపరిష్కృతంగానే మిగిలి పోయిందన్నారు.

గత అయిదు సంవత్సరాల్లో బ్యాంకు పరిశ్రమ చాల ఎక్కువగా అభివృద్ధి చెందింది. కాని ఉద్యోగుల జీతాలేమీ పెరగలేదన్నారు. నికర డిపాజిట్ల సొమ్ము మొత్తం 8 వందల కోట్లనుండి, 15 వందల కోట్లకు పెరిగాయి. 2 కోట్ల రూపాయిలు నికర లాభాలు వచ్చాయన్నారు. 600 బ్రాంచీలు అదనంగా తెరువబడ్డాయి. ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు నూటికి 37 వంతుల నుండి 31 వంతులకు తగ్గాయన్నారు.

బ్యాంకర్లు, శాంతియుత పరిష్కారాన్ని భగ్నం చేయాలని చూస్తున్నారనీ, వివాదాన్ని ఇంకా కొనసాగించాలని చూస్తున్నారనీ ఆయన విమర్శించారు. ఈ విధంగా ప్రవర్తిస్తున్న బ్యాంకర్లపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

అంతకంతకు నీరసిస్తున్న డల్లెస్

వాషింగ్టన్, మే 19

అమెరికా మాజీ విదేశాంగశాఖ మంత్రి డల్లెస్ అంతకంతకు నీరసించి పోతున్నారని విదేశాంగశాఖ నేడొక ప్రకటనలో తెలిపింది. డల్లెస్‌కి నొప్పి లేకుండా చేయడానికి మత్తుమందు ఇస్తున్నారనికూడా తెలిపారు.

చైనా అంటే అమెరికా అధికారి కంగారు

వాషింగ్టన్, మే 19

పశ్చిమ పసిఫిక్ రంగంనుండి అమెరికా తన సాయుధ బలాలను ఉపసంహరించినా, ఆ రంగంలోని దేశాలకు తన సైనిక సహాయాన్ని మానుకున్నా, ఆసియా అంతటినీ చైనా ఆక్రమించుకోగలదని, అమెరికా విదేశాంగశాఖ దూరప్రాచ్య వ్యవహారాల కార్యదర్శి రాబర్ట్‌సన్ శాసనసభ ఉపసంఘ రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ఈయన ప్రసంగం అంశాలను నేడు అధికారికంగా వెల్లడిచేశారు.

అటువంటి పరిస్థితే గనుక ఏర్పడితే, ప్రస్తుతం తనబియ్యం సరఫరాకు ఆగ్నేయాసియాపై ప్రధానంగా ఆధారపడి ఉన్న భారత దేశం "చాల ప్రమాదకర పరిస్థితిని" ఎదుర్కొనవలసి ఉంటుందని ఆయన భారత దేశాన్ని కూడా బెదరగొట్ట జూచారు.

ఆసియాలోని అమెరికా మిత్ర దేశాలపైకి కమ్యూనిస్టుదేశాల మద్దతు గల సేనలేవయినా వస్తే అమెరికా హైడ్రోజను బాంబును ప్రయోగించడానికి సిద్ధపడాలనికూడా అతనన్నాడు.

ఆంధ్రయూనివర్సిటీ

డిగ్రీ పరీక్ష ఫలితాలు

ఆంధ్ర విశ్వవిద్యాలయ బి.ఏ. బి. యస్‌సి: బి.కామ్, బి.యల్. ఆనర్సు డిగ్రీల పరీక్షా ఫలితాలు 3, 4 పేజీలలో యివ్వబడినవి.

సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీ అవతరణ:

శ్రీ పి. వి. జి. రాజు, చెన్నారెడ్డి గారలచే పత్రికాగోష్ఠిలో వెల్లడి

హైదరాబాద్, మే 20

శ్రీ పి. వి. జి. రాజుగారి అనుయాయులైన సోషలిస్టులు, డెమొక్రాటిక్ పార్టీవారు సంలీనమై, సోషలిస్టు డెమొక్రాటిక్ పార్టీగా ఏర్పడేందుకు నిర్ణయం జరిగిందని శ్రీ పి. వి. జి. రాజు (యం పి), డెమొక్రాటిక్ పార్టీ నాయకులు శ్రీ చెన్నారెడ్డిగారలు నేడు పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

గతరెండురోజులుగా శ్రీ రాజుగారి అనుయాయులకూ, డెమొక్రాటిక్ పార్టీ ప్రతినిధులకూ సంప్రదింపులు సాగినవి. ఆ సమావేశంలో ఈ నిర్ణయం చేయబడింది.

ఈ కొత్తపార్టీకి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో 40 స్థానాలున్నాయనీ, 45 వరకూ దాని బలం పెరుగవచ్చుననీ వారుభయులూ అన్నారు.

జూన్ మాసంలో తెనాలిలో పార్టీ సదస్సు జరుగుతుందనీ, అందులో పార్టీ నిర్మాణం, నిబంధనలు, రాజకీయ విధానమూ, కార్యక్రమమూ నిర్ణయింపబడతాయన్నారు.

* * *

బర్మాలోని కొమింటాంగ్ మూకపై దాడిచేసిన బర్మా సేనలు ఒక విమానాశ్రయాన్ని స్వాధీనం చేసుకొన్నాయి.

కోరంలేక మునిసిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

గుంటూరు, మే 20

శ్రీ నడింపల్లి నరసింహారావుగారి మీద విశ్వాస రాహిత్య తీర్మానానికి 24 మంది మునిసిపల్ కౌన్సిలర్లు నోటీసు యిచ్చిన తరువాత ప్రథమ సమావేశం, నిన్న సాయంకాలం జరిగింది. పట్టణ ప్రజాసమితి మునిసిపల్ సభ్యులు, స్వతంత్రులు, సమావేశానికి హాజరుకాలేదు. ఛైర్మన్‌తో సహా 6 గురు హాజరయ్యారు. కోరం లేనందున సమావేశం వాయిదాపడింది.

జర్మనీతో శాంతి సంధికి పశ్చిమ దేశాల నిరాకరణ

జెనీవా, మే 19

జర్మనీ శాంతిసంధి విషయమై సోవియట్ ప్రతిపాదించిన ఒడంబడిక ముసాయిదాను అమెరికా, బ్రిటన్, ఫ్రెంచి పశ్చిమజర్మనీ ప్రతినిధులు నలుగురూ విదేశాంగ మంత్రుల సమావేశంలో నిరాకరించారు. ఉభయజర్మనీలతోనూ వెంటనే శాంతిసంధి చేసుకోవడమూ, ముందు ముందు యూరప్ భద్రతకు ప్రమాదకరం కాకుండా ఉండేందుకు ఉభయజర్మనీలనూ తటస్థం చేయడమూ ఈ ముసాయిదాలో ముఖ్యాంశాలు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్, ఫ్రెంచి విదేశాంగమంత్రి మారిస్ డి మూర్విల్లి, వాషింగ్టన్‌లోని పశ్చిమజర్మనీ రాయబారి డాక్టర్ విల్హెల్మ్ గ్రెవె, నేటి సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ ప్రతిపాదనను నిరాకరించారు. అమెరికా విదేశాంగ మంత్రి క్రిస్టియన్ హెర్టర్ నిన్నటి సమావేశంలోనే దీనిని నిరాకరిస్తూ ప్రసంగించారు.

సెల్విన్‌లాయిడ్ నేటి సమావేశంలో ప్రసంగిస్తూ, ఇది జర్మన్ ప్రజలపై నిర్బంధంగా అమలు జరుప జూస్తున్న ఒడంబడిక అని వ్యాఖ్యానించారు.

సోవియట్ ప్రతిపాదనను స్వీకరించడం అంటే జర్మనీ పునరేకీకరణకు ఇక ఎన్నటికీ అవకాశం లేకుండా చేయడమే అని, జర్మన్ ప్రజలు తీవ్ర నిస్పృహ వాతావరణానికి గురిచేయడమే అవుతుందనీ, ఇటువంటివాటిలో తాము భాగస్వాములము కాజాలమనీ ఫ్రెంచి విదేశాంగమంత్రి అన్నారు.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తరఫున ప్రధాన సలహాదారుగా పాల్గొంటున్న డాక్టర్ గ్రెవె, సోవియట్ ప్రతిపాదనను స్వీకరించడం అంటే జర్మనీని పశ్చిమ జర్మనీ, తూర్పుజర్మనీ, స్వతంత్ర పశ్చిమ బెర్లిన్ అని మూడు భాగాలుగా శాశ్వతంగా విడదీసి ఉంచడమే అవుతుందని అన్నారు. ఇటువంటి శాంతి సంధి పనికిరాదనీ, 'స్వేచ్ఛా పూర్వక' ఎన్నికల ద్వారా ఏర్పడే ఐక్య జర్మనీ ప్రభుత్వంతో [illegible]

గ్రోమికో ప్రసంగిస్తూ రెండు జర్మన్ ప్రభుత్వాల ఉనికిని గుర్తించవలసిందిగా పశ్చిమ దేశాల వారిని కోరారు. అలా గుర్తించడం జర్మన్ శాంతిసంధికి అడ్డురాదని నొక్కి చెప్పారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆరోపించినట్లు సోవియట్ ప్రతిపాదన వివిధ సమస్యలకేమీ కలగాపులగం చేయడం లేదని గ్రోమికో అన్నారని బ్రిటిష్ ఉద్యోగిఒకరు విలేఖరులతో అన్నారు.

జర్మనీతో శాంతి సంధిని కుదుర్చుకోవాలనే ఉద్దేశమే పశ్చిమ దేశాలకు లేదని గ్రోమికో ఖండించారు.

వాస్తవ పరిస్థితులకే సోవియట్ ప్రతిపాదన ప్రాతిపదిక అనీ, ప్రస్తుత పరిస్థితుల్లో రెండు జర్మనీల ఉనికిని గుర్తించక తప్పదనీ ఆయన నొక్కి చెప్పారు. అంతర్జాతీయ న్యాయసూత్రాలకు సోవియట్ ప్రతిపాదన పూర్తిగా అనుగుణమే అనీ ఆయన అన్నారు.

పశ్చిమరాజ్యాలు చరిత్రను ఒక పదేళ్ళు వెనక్కి తిప్పడానికి ప్రయత్నిస్తున్నారని గ్రోమికో విమర్శించారు.

సూర్యాపేట తాలూకాలో నిషేధాజ్ఞలు

సూర్యాపేట, మే 20

పంచాయితీ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట తాలూకాలో సభలు, ఊరేగింపులు నిషేధించబడ్డాయి.

కాంగ్రెసువారికి సభలకు, [illegible] ముందుగానే అనుమతి

ఆమె
ఎంతో
సొగసైన
సెక్రటరీ...

...కారణము, ఆమె ఎల్లప్పుడూ ఆకర్షణీయమైన డిజైనులలో దొరకే జెహాంగీర్ వకీల్ మిల్సు వారి ప్రింటెడ్ పాప్లిను బట్టలనే ఎన్నుకొంటుంది. ఈ నాణ్యమైన నూలు బట్టల రంగులు పక్కా రంగులని మరియు అవి తను కోరుకొన్న గల దరలో లభిస్తాయని ఆమెకు తెలియును.

పేరుమీద 'సాన్ఫొరైజ్డ్' ఈ గుర్తు ఉన్నదా అని గమనించండి.

జెహాంగీర్ వకీల్ మిల్
అహమ్మదాబాదు


ప్రజలను ఆనందపరచి పెద్దలకు పడుచుదనాన్ని మరిపించే హుషారు నాట్యాలు తమాషా మాటలతో.....
...హాస్యాన్ని చిలికే మధురమైన చిత్రమని ప్రజలు పత్రికలు ప్రశంసిస్తున్న
50 వ రోజు
రిపబ్లిక్ ప్రొడక్షన్స్
పెళ్లిసందడి
నిర్మాత
దర్శకుడు
సీతారామ్ • యోగానంద్
పంపిణీ: ఫిలిమ్స్

వికారి నామ సంవత్సర
వైశాఖ శుద్ధ
చతుర్దశి రా. 9-3
స్వాతి ప. 1-28

విశాలాంధ్ర

గురువారం 21-5-1959

ఆచార్యుని అభివృద్ధి నిరోధక యాత్ర

భారత విదేశాంగ విధానానికి వెన్నుపోటు పొడవాలని అటు సామ్రాజ్యవాదులు, ఇటు దేశంలోగల అభివృద్ధి నిరోధకులు సమయం వచ్చినప్పుడల్లా ప్రయత్నిస్తున్నారు. ఈ మధ్య ఉత్పన్నమైన టిబెట్ సమస్యను అందుకు ఆసరాగా తీసుకున్నారు. ఈ విషయంలో ప్రజాసోషలిస్టు పార్టీ, జనసంఘం నాయకులు సామ్రాజ్యవాదులకు వంతపాడుతున్నారు. పోగా ఆచార్య కృపాలినీ యీ కార్యక్రమంలో అగ్రతాంబూలం చేపట్టారు.

టిబెట్ "ప్రజలకు" సానుభూతిని సమీకరించేందుకు, ఆర్థిక సహాయాన్ని సంపాదించేందుకు "నివారణ కమిటీలను" నెలకొల్పుతూ ఆయన ఢిల్లీ, బొంబాయి, మద్రాసు మొదలైన ముఖ్య పట్టణాల్లో పర్యటిస్తున్నారు వారు చేస్తున్న యీ కృషికి అండగా అమెరికా నుండీ హంగెరీ వదిలి పారిపోయి అమెరికా చేరిన కాందిశీకులనుండి సహాయంవస్తున్నట్లు కృపాలినీగారే ప్రకటించారు. ఆయన చేస్తున్న ఉపన్యాసాల, ప్రకటనల ధోరణి చూస్తే ఏ 'పవిత్రాశయం' కోసం వారు తాపత్రయ పడుతున్నదీ తేలకపోదు.

టిబెట్ 'ప్రజల' సహాయార్థం శ్రీ కృపాలినీ ఆందోళన చెందుతున్నారు. ఆయన దృష్టిలో అభివృద్ధిని అడ్డుకోనడానికి ఆయుధాలు పట్టి తిరుగుబాటు చేసినవారే ప్రజలుగా పరిగణించబడుతున్నారు. టిబెట్ చైనా భూభాగమేనని చరిత్ర గుర్తించింది. భారత ప్రభుత్వమూ గుర్తించింది. ఆ గుర్తింపును ఆధారంచేసుకునే భారత చైనా ప్రధాను లిద్దరూ 1954 లో పంచశీల సూత్రాలను రూపొందించారు. కాని ఆచార్య కృపాలినీ ఆ పంచశీలాలు "పాపపంకిలం"లో జన్మించాయని నిరసించారు. టిబెట్ చైనాలో భూభాగం అని ఆయన గుర్తించలేదు. కనుక చైనా దురాక్రమణ జరిపిందనీ, నూతన సామ్రాజ్యవాద రూపం ధరించిందనీ నిందించడానికి పూనుకున్నారు.

అంతటితో ఆగక యీ సమయం చూచుకొని అమెరికాయే ఆసియా దేశాలకు శరణ్యం అని సామ్రాజ్యవాదుల బానిసత్వానికి బాట చూపడానికికూడా ఆయన వెరవడం లేదు. ఈనెల 12 న తేదీ ఢిల్లీ నుండి శ్రీ కృపలానీ విడుదల చేసిన ప్రకటనలోగల దిగువ భాగం ఆయన "పవిత్ర ఆశయం" ఏమిటో విశదం చేస్తున్నది.

"ఆసియాదేశాలు చివరకు టిబెట్‌గతే తమకూ పడుతుందని భావిస్తున్నాయి. భయం అనేది వింతస్నేహాన్ని సృష్టిస్తుంది. పశ్చిమ యూరప్ దేశాలవలనే కమ్యూనిస్టేతర ఆసియాదేశాలన్నీ తమ స్వరక్షణకోసం, రక్షణకోసం యింకా ఎక్కువగా అమెరికావైపు చూస్తాయి. ఇది సహజంగా కలిగే [illegible] మైనదే."

ఒకవైపు దురదృష్టకరం అంటూనే ఆసియా ప్రజలకు ఇంతకంటే మార్గం లేదంటూ పదే పదే ఆచార్యులవారు తమ ప్రకటనలో పేర్కొన్నారు. మరో భాగం ఇలా వున్నది:

"టిబెట్ జాతీయోద్యమాన్ని అణచివేసిన పర్యవసానం ఏమిటంటే ఇదివరకు ఎటూ చేరని ఆసియాదేశాలు తమ ఇల్లూ వాకిలి సంరక్షించుకునేందుకు, తమ జీవితవిధానాన్ని రూపొందించుకునేందుకు యింకా ఎక్కువగా అమెరికా వైపు చూడటం."

ఆసియా దేశాలకు అమెరికన్ సామ్రాజ్యవాదులే శరణ్యం అని బోధించడానికి ఆచార్య కృపాలినీ తాపత్రయ పడుతున్నారు. ఆ తాపత్రయంలో సామాన్య పరిమితులు మీరిన వక్రభాష్యాలకుసహితం ఆయన దిగజారుతున్నారు. కాలింపాంగ్ విషయంలో చైనా ప్రభుత్వం చేసిన ప్రకటనను బాధ్యతతో మనం పరిశీలించాలని భారత కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ చేసిన ప్రకటనకు విపరీతార్థం కల్పించి, చైనా సేనలు భారతదేశంపై దండెత్తితే భారత కమ్యూనిస్టుపార్టీ ఆ సేనలతో చేతులు కలుపుతాయన్నమాట అని తలా తోకా లేకుండా సాగలాగారు.

తన దేశ వ్యవహారాలను తాను చక్కదిద్దుకుంటున్న చైనా, దురాక్రమణదారని దుష్ప్రచారం ఒకవైపు సాగిస్తున్నారు మరోవైపు తన భూభాగంతో సంబంధంలేని యూరప్ లో, మధ్యధరాసముద్రంలో, చైనా దీవుల్లో సేనల్ని దించి, పాకిస్తాన్‌కి ఆయుధాలను బాంబరువిమానాలను సమకూర్చి పెడుతూ, హిందూ మహాసముద్రంలో సహితం తన నౌకాదళాన్ని నిలపడానికి అవకాశముంటుందా అని ఆలోచిస్తున్న అమెరికన్ దురాక్రమణదారులే ఆసియా దేశాలకు శరణ్యం అని ఆచార్య కృపాలినీ 'దారి' చూపుతున్నారు.

ఆచార్య కృపాలినీ ధోరణి భారత విదేశాంగ విధానానికే పూర్తిగా వ్యతిరేకం. సహజీవన సూత్రాలకు యిది విరుద్ధం. ఏ సోషలిస్టుశిబిరంతో స్నేహంగా ఉంటున్నందున భారత దేశం తన స్వాతంత్ర్యాన్ని స్వయం సహాధికారాన్ని నిలబెట్టుకోగలిగిందో ఆ స్నేహానికి యిది హానికరం. భారత చైనా దేశాల స్నేహాన్ని కూల్చడానికి తలపెట్టిన కుతంత్రం యిది.

టిబెట్ సమస్యను అడ్డం వేసుకుని చలామణి అవుతున్న యీ ప్రమాదకర ధోరణిని భారత ప్రధానమంత్రి గుర్తించి విదేశాంగ విధానంలో అటువంటి మార్పేమీ జరగదని హెచ్చరించారు. భారత చైనా మిత్రత్వాన్ని గురించి మే 8 వ తేదీని లోక్ సభలో దిగువ విధంగా ప్రకటించారు:

"చైనా భారతదేశాలు రెండు గొప్ప దేశాలు. వైశాల్యంలో, చరిత్రలో యింకెన్నో విషయాల్లో అవి గొప్పవి. ఇది ప్రాథమిక సత్యం...

"అంతిమలక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకున్నా, తక్షణ భవిష్యత్తునే దృష్టిలో పెట్టుకున్నా చైనా భారతదేశాలు రెండూ స్నేహ సహకారాలతో మెలగడం ఎంతైనా అవసరం. దాని అర్థం అవి రెండు ఒకే పంథా ననుసరించాలని కాదు. అయితే అవి ఒకదానికి ఒకటి అడ్డం పోకూడదు. ఒక దాని కొకటి శత్రుత్వం పూనకూడదు. అవిధంగా శత్రుత్వం పూనడం భారత దేశానికీ మంచిదికాదు, చైనాకూ మంచిది కాదు."

టిబెట్ కాందిశీకులకు సహాయంచేసే మిషతో ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు ఆచార్య కృపాలినీ చేస్తున్న భారత విదేశాంగ విధాన వ్యతిరేక ప్రచారాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు శాంతి కాముకులు ఖండించడం, భారత, చైనా మిత్రత్వాన్ని మంటకలిపి సామ్రాజ్యవాదులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నాలను భగ్నంచేయడం అవసరం.

ప్రజాస్వామ్యవిరుద్ధ సూత్రాలపై ఏర్పడే కూటమి బద్దలైతీరుతుంది

కేరళ ప్రతిపక్షాల సన్నాహాలపై ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ వ్యాఖ్య

తిరువనంతపురం, మే 18

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టాలనే దృఢమైన యత్నంలో ప్రతిపక్షాలు ఐక్య సంఘటనను నిర్మించాలనే ప్రయత్నం విఫలమై తీరుతుందనీ, అట్టి ఐక్య సంఘటన ప్రజాస్వామ్య సూత్రాలపై ఆధారపడిలేదనీ. ప్రజల్లో వివిధ తరగతులవారిని కలుపుకు రావాలనే వారి ప్రయత్నం, తప్పని సరిగా వారిలోనే చీలికలు తెస్తుందనే దృఢ విశ్వాసాన్ని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, ఐ.పి.ఏ విలేఖరితో జరిపిన ప్రత్యేక గోష్ఠిలో వెల్లడించారు.

విద్యావిష్టులపై, నాయరు కేథలిక్కుల ఆందోళనవల్ల కేరళలో ఏర్పడిన పరిస్థితిపై మీ అభిప్రాయాలేమిటని విలేఖరి శ్రీ నంబూద్రిపాద్‌ను ప్రశ్నించారు ప్రభుత్వ పరిస్థితి ఏమిటని, కేరళ ప్రస్తుత పరిణామా లేమిటని ఆ విలేఖరి ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు ముఖ్యమంత్రి ఈవిధంగా జవాబు చెప్పారు:

మా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకై, మా రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేసే దృఢ ప్రయత్నంలో, ప్రజాసంఘంలో గల అన్ని శక్తులను ఐక్యం చేయాలని ప్రయత్నిస్తున్నారు. విద్యావిష్టానికి పాఠశాలల మేనేజర్ల వ్యతిరేకతనూ, శాసనసభలో కడపటి దశలో ఉన్న భూసంస్కరణల చట్టానికి భూస్వాముల వ్యతిరేకతనూ, వెనుకబడిన జాతులవారికి ప్రత్యేక స్థానాల కేటాయింపుకు నాయర్లు, మరికొంతమంది వ్యతిరేకతనూ, కేలప్పన్ నాయకత్వం క్రింద గల సర్వోదయ నాయకుల అసంతృప్తినీ, న్యాయపరమకుని ప్రభుత్వాన్ని దెబ్బతీయాలని ప్రతిపక్షాల ఉద్దేశం.

విఫలం కావడానికి కారణం

ఈమధ్య కేరళ కాంగ్రెసు కమిటీ, కాంగ్రెసు శాసనసభ పార్టీ సంయుక్త సమావేశంలో ఇట్టి ఆశనే వెల్లడించారు. పాఠశాల మూసివేత ఉద్యమంపైన వారొక తీర్మానాన్ని చేశారు, ప్రతిపక్షాలు కంటున్న ఆశలు తప్పక విఫలమై తీర్తాయి. అట్టి ఐక్యసంఘటన ప్రజాస్వామ్య సూత్రాలపై ఆధారపడిఉండకపోవడం మూలంగా, ప్రతిపక్షాల ఆశలు భగ్నమవుతాయి. ఏ ఉద్యమంద్వారానైతే వారు ప్రజల్లో వివిధ తరగతులవారిని ఐక్యంచేయడానికి చూస్తున్నారో, ఆ ఉద్యమం తప్పని సరిగా వారిలో చీలికలు తెస్తుంది.

తాను వెలిబుచ్చిన అభిప్రాయాలకు నిదర్శనంగా ముఖ్యమంత్రి కొన్ని ఉదాహరణ లిచ్చారు.

కేథలిక్కు- చర్చి - నాయర్ల ప్రోత్సాహంతో ప్రారంభమైన పాఠశాలల మూసివేత కార్యక్రమానికీ, ఆ ఉద్యమాన్ని కాంగ్రెసు బలపర్చాలన్న అభిప్రాయాన్నీ, వ్యతిరేకించే బలవత్తరమైనశక్తి కాంగ్రెసులోనే ఒకటి ఉందన్నారు. ఈ సమస్యపై, కాంగ్రెసు శాసనసభా కార్యనిర్వాహకవర్గంపదవికి, శ్రీ కె.ఆర్. నారాయణన్ రాజీనామా యిచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, శ్రీ మన్నాత్ పద్మనాభన్ సాగిస్తున్న కులతత్వపువాది కల్గిన ఉద్యమాన్ని కాంగ్రెస్ ఉపయోగించుకోవాలని కాంగ్రెసు ఇంకా పట్టుబడితే, ఏవిధంగా పరిస్థితులు పరిణమిస్తవో, శ్రీ నారాయణన్ రాజీనామాయే సూచిస్తోందన్నారు.

భూసంస్కరణల చట్టంలో ప్రభుత్వంపై భూస్వాముల్లో ఏర్పడిన అసంతృప్తిని ఉపయోగించుకోవలసిన పని కాంగ్రెసునాయకులాశిస్తున్నారు. కాని కాంగ్రెసు చేస్తున్న అట్టి ప్రయత్నాన్ని, కాంగ్రెసుకు చెందిన ప్రజాబాహుళ్యం వ్యతిరేకిస్తోంది. భూసంస్కరణలచట్టానికి అవరోధాలు కల్పించే కాంగ్రెసు ప్రభుత్వాలకు ఆ ప్రజాబాహుళ్యం లొంగదన్నారు.

ప్రతిపక్షాల ఐక్య సంఘటన

కాంగ్రెసు, పి. యస్. పి, ముస్లిం లీగుల ఐక్య సంఘటనను గురించి, ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, వారి వారి విరుద్ధప్రయోజనాల సంఘర్షణ వారి సఖ్యతకే, చిక్కులను కల్గిస్తుందన్నారు.

రాబోయే పంచాయితీ ఎన్నికల దృష్ట్యా, 62 లో సాధారణ ఎన్నికల దృష్ట్యా, కమ్యూనిస్టుపార్టీపై పోరాడటానికి ఈ ఐక్య సంఘటన పని చేస్తుందని ప్రతిపక్షాల ఆశ. ఈ ఒక్క విషయంపై వారాధారపడి, కనీసం 62 నాటికన్నా గద్దెనుండి మా ప్రభుత్వాన్ని దింపాలని వారి అభిలాష.

ఒకవైపున ఈ మూడు పార్టీలను ఐక్యంచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదేసమయంలో అమూడు పార్టీల్లో ప్రధానంగా పలుకుబడి కల్గిన కాంగ్రెసు వేర్వేరు ముక్కలుగా చీలిఉంది. శాసనసభలో వారట్టి ఐక్యత ద్వారా అధిక సంఖ్యాక బలాన్ని సంపాదించినా, 1948 నుండి 56 వరకూ కాంగ్రెసు మంత్రివర్గాలను పట్టిన దుర్గతే, దీనికి పట్టగలదనీ, మా ప్రజలకు పదకొండు సంవత్సరాల అనుభవం చెబుతూనే ఉంది. అందువల్ల, ఈ ఐక్యసంఘటన ప్రజలకు ఉత్సాహంగాని, విశ్వాసంగాని కల్గించడం లేనటువంటి విస్పష్ట మన్నారు.

ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు కారణం

ప్రతి పక్షానికిగల ఈ సహజ బలహీనతలను అధిగమించేందుకు, వారు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను చేపట్టాలన్నారు. కాథలిక్కు-నాయరు ఉద్యమానికి ప్రతిపక్షాలవారు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇచ్చే మద్దతువల్ల వారికి ఉపాధ్యాయుల్లోనూ, రైతుల్లోనూ, వెనుకబడిన జాతుల్లోనూ బలం తగ్గుతుంది. ప్రతిపక్షాలకు బలం తగ్గినకొలదీ వారు ప్రజాస్వామ్యవ్యతిరేక పద్ధతులకూ, రాజ్యాంగ వ్యతిరేక చర్యలకూ దిగుతారన్నారు.

[illegible] మూసివేత ఉద్యమం విషయమే తీసుకోండి. పాఠశాల మూసివేత ఉద్యమ నాయకులు తమ పాఠశాలలను మూసివేయడంతో సంతృప్తి చెందడంలేదు. మంచిమార్గం అవలంబించి అయితేనేం, చెడుమార్గం అవలంబించి అయితేనేం, ప్రభుత్వ పాఠశాలలనుకూడ మూసివేయించాలనేది వారి ప్రయత్నం. ఈ సంగతి బహిర్గతమే కదా. అట్టి కేథలిక్కు - నాయరు పాఠశాలల మూసివేత కార్యక్రమానికి, కాంగ్రెసు, పి. యస్. పి, ముస్లింలీగు నిర్దిష్టంగా వ్యతిరేకిస్తూ బయటపడినవా అంటే, బయటపడలేదు. పైపెచ్చు, కొంతమంది ప్రతిపక్షాల నాయకులు, మేనేజర్లకు సన్నిహితులై, వారికి తమ సహాయాన్నిస్తామని బహిరంగంగా చెప్పారు. కొంతమంది అంతరంగావరకూ చెప్పలేదనుకోండి. కాని వారు పరోక్షంగా కేథలిక్కు - నాయరు ఉద్యమానికి వత్తాసు యిస్తున్నారు.

ఈసమస్యపై ఈమధ్య కాంగ్రెసు నాయకుల ప్రకటనలను ప్రస్తావిస్తూ శ్రీ నంబూద్రిపాద్ ఇలా అన్నారు:

కాంగ్రెసు సంస్థగా పాఠశాలల మూసివేత కార్యక్రమాన్ని బలపరచదని శ్రీ నెహ్రూ, కేరళకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆర్. శంకర్ ప్రకటన చేశారు. అంతవరకూ మంచిదే. కాని వారు నిర్దేశించినకాంగ్రెసువిధానంలో మరో మెలికఉంది. మేనేజర్లుగావున్న కాంగ్రెసువ్యక్తులు ఆ ఉద్యమంలో పాల్గొనడానికీ, పాల్గొనపోవడానికీ స్వేచ్ఛ ఉందని ఆ ప్రకటనలో వారు తెల్పారు. అసలుసమస్య ఏమంటే ఈ కాంగ్రెసు వ్యక్తులు, ప్రభుత్వ పాఠశాలలను మూసివేయించాలనీ, ఇచ్ఛాపూర్వకంగా మేనేజర్లు తెరచిన పాఠశాలలను మూసివేయించాలని, ఉద్యమం సాగించే ఇతర మేనేజర్లతో కలవడానికి కాంగ్రెసు అవకాశ మిచ్చిందా అన్నదే.

పోతే మరోవిషయం, ప్రభుత్వ పాఠశాలలను మూసివేయించేందుకు మేనేజర్లు సాగించే చట్టవిరుద్ధ, రాజ్యాంగ విరుద్ధచర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటే, ఈ కాంగ్రెసు వ్యక్తులు తోటి మేనేజర్ల చట్టవిరుద్ధ, రాజ్యాంగవిరుద్ధ చర్యలను ఖండిస్తారా? ఇతర రాష్ట్రాల్లో, చట్ట విరుద్ధంగా నడిచేవారిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నట్లుగానే, ఈ రాష్ట్ర ప్రభుత్వం చట్టవిరుద్ధచర్యలను సాగించేవారిపై చర్యలు తీసుకుంటే, కాంగ్రెసు సంస్థగా పౌరసత్వ హక్కులంటూ ప్రదర్శనలు చేస్తుందా? అని నంబూద్రిపాద్ సూటిగా ప్రశ్నించారు.

ప్రభుత్వ భావిచర్యలు

చట్టవిరుద్ధ చర్యల నరికట్టేందుకు ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకోబోతుందన్న ప్రశ్నకు, ఆయన ఈవిధంగా సమాధానం చెప్పారు.

పాఠశాల మేనేజర్లకు సంబంధించినంతవరకూ, వారు చట్టవిరుద్ధ చర్యలు సాగిస్తే ప్రభుత్వం సహించదని నేను స్పష్టం చేయదలచుకున్నాను. పాఠశాలలను మూసివేసుకునే, మేనేజర్లకు గల హక్కును ప్రభుత్వం కాదనదు. కాని ఇచ్ఛాపూర్వకంగా పాఠశాలలను తెరిచిన మేనేజర్లనూ, తన పాఠశాలలను తెరచుకునే హక్కునూ ప్రభుత్వం సంరక్షించుకుని తీరుతుంది. విద్యార్థులకూ, తలిదండ్రులకూ, ఉపాధ్యాయులకూ, విద్యపై హక్కుంది. వారి విద్య నిర్విఘ్నంగా కొనసాగాలి. అట్టి హక్కును ప్రభుత్వం రక్షిస్తుంది. ప్రజలకుగల ఇట్టి హక్కులకు, చట్టవిరుద్ధంగా ఎవరు భంగం చేసినా వారిపై ప్రభుత్వం శాసనాల ప్రకారం చర్యలు తీసుకుంటుంది.

కేరళలో నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించడానికి అక్కడ పరిస్థితి అనుకూలంగాలేదని ఈమధ్య కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటనపై మీ అభిప్రాయమేమిటన్న ప్రశ్నకు ఈ విధంగా ముఖ్యమంత్రి చెప్పారు.

ఆవిధంగా చెప్పడంలో ఆమె నిశ్చమైన ఉద్దేశ్యమేమిటో నాకు తెలీదు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా, కేరళలో ప్రజలందర్నీ జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో, సమీకరించడం ప్రస్తుతం ప్రభుత్వానికీ, ప్రతిపక్షాలకూ గల సంబంధాల దృష్ట్యాసాధ్యపడదనేదే ఆమె అభిప్రాయమైతే అది కొంతవరకు నిజం. చాలాప్రాంతాలలో అన్ని పార్టీలతో కూడిన సంఘాల ఏర్పరచడమూ, పాఠశాల భవన నిర్మాణమూ, నూతన ఆసుపత్రుల స్థాపనా, రోడ్ల నిర్మాణం, మైనరు ఇర్రిగేషను పనులలో ఆ సంఘాలు పనిచేయడం జరుగుతున్నది. ఇది సంతోషకరం. వివిధ రాజకీయపార్టీల మధ్య స్థానిక రంగంలో సహకారం ప్రోత్సాహకరంగా ఉన్నా, మొత్తంగా చూస్తే, రాజకీయవిభేదాలు నిర్మాణ కార్యక్రమ పురోభివృద్ధిని ఆటంకపరుస్తున్నాయనేది నిజం.

ఇది తప్పనిసరి అవుతుందా అన్నది అసలు ప్రశ్న. వివిధ రాజకీయాభిప్రాయాలు కలవారు, పార్టీల ప్రమేయం లేకుండా కలిసికట్టుగా పనిచేయడం సహజంగా అసాధ్యం అన్న అర్థంలో శ్రీమతి ఇందిరాగాంధి 'కేరళలో వాతావరణం' అన్న పదాన్ని ప్రయోగించిందేమో నాకు తెలీదు. ఏ సంగతి ఎలా ఉన్నా, మా రాష్ట్రంలో ప్రధానమైన లోపమేమీ లేదనేది నా దృఢ విశ్వాసం. అన్ని రాజకీయ పార్టీలూ, అన్ని తరగతుల ప్రజలూ, తమ ఆర్థిక, సాంస్కృతిక జీవితాన్ని అభివృద్ధిని సాధించేందుకు కృతనిశ్చయంతో ప్రయత్నిస్తే, ఐక్య జాతీయ సంఘటనను నిర్మించడం సాధ్యమని నా అభిప్రాయం. అయితే, పార్టీ ప్రమేయంలేకుండా, జాతీయ దృష్టిని అవలంబించేందుకు అన్ని రాజకీయ పార్టీలూ, వివిధ తరగతుల ప్రజలు సంసిద్ధంగా ఉన్నారా అన్నదే ప్రధాన సమస్య అన్నారు నంబూద్రిపాద్.

విమర్శలకు జవాబు

కమ్యూనిస్టు ప్రభుత్వంపై కొంతమంది కాంగ్రెసు మిత్రులు చేసిన విమర్శలకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు.

కాంగ్రెసువారులు నిర్మాణయుత కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చేస్తున్న యత్నాలకు మా ప్రభుత్వం అడ్డంకులు కల్గిస్తున్నదని కాంగ్రెసు మిత్రులు చేస్తున్న విమర్శలు నిజంకావు. ద్వితీయ ప్రణాళికా కార్యక్రమ నిర్వహణలో, ప్రభుత్వంతో చేతులు కలుపవలసిందిగా మేం వారిని ఎప్పుడూ ఆహ్వానిస్తూనే ఉన్నాం. తృతీయ ప్రణాళికను తయారు చేసేందుకు మేము వారి సాహాయ్యాన్నర్థించాం. కాని దురదృష్టవశాత్తు వారివైపునుండి అంత ప్రోత్సాహకరమైన సహకారం రావడంలేదు. వారు తలపెట్టిన నిర్మాణ కార్యక్రమానికి మేము అడ్డంకులు కల్పిస్తున్నట్లుగా కేరళ కాంగ్రెసు మిత్రులు శ్రీమతి యిందిరాగాంధికి చెప్పి ఉండవచ్చు. అదేవిధంగా వారికి ఉంటే, కాంగ్రెసు వారామెకుచెప్పిన విషయాలు మా ముందు గనుక ఉంచినట్లయితే, వాటిపై పరిశీలనచేసి, పరిస్థితులను మెరుగు పర్చడానికి చర్యలు తీసుకుంటాం. ఆమె నేను సూచించిన విధానాన్ని అనుసరించలేదు సరికదా, రాష్ట్రంలో [illegible] వాతావరణం లేదని అస్పష్టంగా చెప్పడం శోచనీయం. వాతావరణమంటే రాజకీయ వాతావరణమే అవాతావరణం మార్చేయడానికి వీల్లేనిదేమీ కాదన్నారు నంబూద్రిపాద్.

భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ ప్రభుత్వ, ప్రతిపక్ష ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయించవలసిందిగా నంబూద్రిపాద్ శ్రీమతి ఇందిరా గాంధీకి, కాంగ్రెసు నాయకులకూ సూచన చేశారు. ఆ సమావేశంలో, పంచవర్ష ప్రణాళికా నిర్వహణలో ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ తీసుకున్న చర్యలనుగురించి ప్రతిపక్షాలనుండి ఆయా ప్రభుత్వాలు ఎంతవరకు సహకారాన్ని కోరిందీ, ప్రతిపక్షాలవర్గాలనుండి ఎట్టిసహకారం లభించిందీ చర్చించండి. అలాచేస్తే ఏ రాష్ట్రంలోనూ లేనంతగా, కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రతిపక్షాలకు ఎక్కువ అవకాశాలను కలుగచేస్తోందనీ, కాని ప్రభుత్వానికి ప్రతిపక్షాలు సహకరించడంలేదనే వాస్తవం వారికి తెలుస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీమతి యిందిరా గాంధీ, ఆమె మిత్రులకు తాను వెలిబుచ్చిన అభిప్రాయానికంటె భిన్నమైన అభిప్రాయమే ఉంటే, అట్టి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎందుకు పరీక్షించ కూడదని ఆయన ప్రశ్నించారు.

తమ ప్రభుత్వం ఇంకా చేయవలసింది ఉంది అని గనుక వాళ్ళభిప్రాయపడితే, తాము ఆ పనుల చేపట్టడానికి సంసిద్ధంగా వున్నామని కాంగ్రెసు వారికి హామీయిస్తున్నామని చెబుతూ శ్రీ నంబూద్రిపాద్ ప్రత్యేక గోష్టిని ముగించారు.

అణ్వాయుధ పాటవ పరీక్షల ప్రతిష్టంభనకు బాధ్యత అమెరికాదే

సెనేట్ ఉపసంఘానికి ప్రముఖ అమెరికన్ పారిశ్రామికవేత్త లేఖ

న్యూయార్క్, మే 15

అణ్వాయుధపాటవపరీక్షల విరమణ గురించి జెనీవాలో జరుగుతున్న సమావేశంలో "విచారకరమైన ప్రతిష్టంభన యేర్పడడానికి కారణాలేమిటో తెలుసుకోవడానికి" బహిరంగవిచారణ జరుపమని కోరుతూ ప్రముఖ అమెరికన్ పారిశ్రామికవేత్త సైరస్ ఈటన్ సెనేటు విదేశీసంబంధాల ఉపసంఘం అధ్యక్షుడు ఫుల్ బ్రయిట్‌కు ఒక లేఖ వ్రాశాడు.

ఈ ప్రతిష్టంభనకు బాధ్యత అమెరికాదే అనికూడా తన లేఖలో పేర్కొన్నారు.

"జెనీవాసమావేశంలో కాలయాపన జరుగుతున్న కొలది అణ్వాయుధమారణ హోమప్రమాదం మరింత ఎక్కువవుతున్నది"ని ఈటన్ తన లేఖలో ఉద్ఘాటించారు.

ప్రాక్, పశ్చిమాలమధ్య ఒడంబడిక కుదరడం సాధ్యమని, అణ్వాయుధ విజ్ఞాన శాస్త్రవేత్తల అంతర్జాతీయ సమావేశాలద్వారా తనకు నమ్మకం కుదిరిందని ఈటన్ వ్రాశారు. 1957 జూలైలో అన్నిరకాల రాజకీయ దృక్పథాలు కలిగివున్న విజ్ఞానశాస్త్రవేత్తలు జరిపిన మొదటి సమావేశం అణుబాంబుయొక్క ప్రమాదాన్ని ఏకగ్రీవంగా గుర్తించింది. 1958మార్చిలో జరిగిన రెండవ సమావేశం అణ్వాయుధోత్పత్తి పోటీ ప్రమాదాన్ని గురించీ, దానినిర్మూలించేందుకు మార్గాలనుగురించీ, ఆలోచించడానికి పూనుకొన్నదనికూడ ఈటన్ వ్రాశారు ఆయన ఇంకా ఇలా వ్రాశారు:

"సోవియట్ దేశం అణ్వాయుధ పాటవ పరీక్షలను నిలిపివేసేందనీ, అణ్వాయుధాలను కలిగివున్న ఇతర రెండు దేశాలు అమెరికా, బ్రిటన్‌లు అదేవిధంగా చేసినట్లయితే సోవియట్ దేశం ఈ నిషేధాన్ని శాశ్వతంగా పాటిస్తుందని సోవియట్ ప్రధాని ఆ సమావేశం సందర్భంలో ప్రకటించారు. ఈ ప్రకటనను ఆ సమావేశం గొప్ప ఉత్సాహంతో హర్షించింది. కాని దురదృష్టవశాత్తు అమెరికా, బ్రిటన్‌లు పాటవ పరీక్షలను ఇంకా ఎక్కువగా జరుపసాగాయి.

"అణ్వాయుధ పాటవ పరీక్షలను కనిపెట్టడానికిగల అవకాశాలను గురించి పరిశీలించడానికి ప్రాక్, పశ్చిమ వైజ్ఞానిక శాస్త్ర ప్రవీణుల సమావేశం 1958జూలైలో జెనీవాలో జరిగింది. అంతకుపూర్వం జరిగిన రెండు సమావేశాలలో వలెనే యీ సమావేశంలో కూడా ఏకగ్రీవ ఒప్పందాలకుదిరాయి. అణ్వాయుధ పాటవ పరీక్షల విరమణ మీద సక్రమమైన సమర్థవంతమయిన అజమాయిషీని పెట్టడం సుసాధ్యమని జెనీవా సమావేశంలో ప్రవీణులు నిర్ణయించిన మీదట పాటవపరీక్షల విరమణకు సంబంధించిన రాజకీయ సమస్యలను గురించి పరిశీలించడానికి అమెరికా, బ్రిటన్, సోవియట్ దేశాలు అంగీకరించడం జరిగింది.

"జెనీవా సమావేశం జరిగిన వెంటనే మూడవ ప్రయివేట్ సమావేశం ఆస్ట్రియాలో జరిగింది. అందులో 22 దేశాలకు సంబంధించిన 80 మంది ప్రముఖవిజ్ఞాన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఆస్ట్రియాలో జరిగిన యీ సమావేశంలో కూడా అణ్వాయుధ సమస్యలపైన ఏకగ్రీవాభిప్రాయాలు కలిగాయి. కాని ఇకముందు జరుగబోయే అధికారయుత సమావేశం విఫలం పొందడం తథ్యమని వార్తలు వస్తుండడంవల్ల పై సమావేశపు విషయాలు ప్రచారంలోకి రాకుండా పోయాయి.

"కొందరు పలుకుబడిగల అమెరికన్ రాజకీయ, సైనిక నాయకులు అణ్వాయుధపాటవ పరీక్షలు కొనసాగుతూనే ఉండాలని పట్టుబడుతూ ఉండడంవల్ల జెనీవాలో జరిగే నిషేధయత్నాలు అమలుపర్చబడవని కొందరు అమెరికన్ పరిశీలకులే అంటున్నారు. ఏదో ఒక సంఘటన సంఘటింపచేసి కల్పించి, సమావేశ వైఫల్యానికి కారణాన్ని సోవియట్ దేశంపైనరుద్ది, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని దానికి వ్యతిరేకంగా మార్చేంతవరకు కాలయాపన చేయడం అమెరికాయొక్క ఎత్తుగడగా ఉండబోతున్నదని తెలియవస్తున్నది.

"ఇంతకు పూర్వమే చెప్పబడినట్లు అణ్వాయుధ పాటవ పరీక్షల విరమణకోసం జెనీవాలో జరుగుతున్న సమావేశం కాలకాలంగా కొనసాగుతూ వస్తోంది. భూగర్భం లోపలా, వాతావరణంపై పొరలలోనూ పాటవపరీక్షలకు అనుమతిస్తూ పాక్షిక విరమణకోసం అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఈమధ్యచేసిన ప్రతిపాదన మొట్టమొదటి జెనీవా సమావేశంలో ప్రవీణులచేత చర్చింపబడి, విసర్జింపబడింది. అణ్వాయుధసమస్యలను గురించి తెలిసినవారి కెవరికైనా సరే ఐసెన్‌హోవర్ ప్రతిపాదనను అంగీకరించవలసిన బాధ్యత సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కు లేదని సుస్పష్టమవుతుంది.

పాటవ పరీక్షలు సంపూర్ణంగా విరమింపబడక పోయినట్లయితే, సమర్థవంతులైన పదార్థ విజ్ఞానశాస్త్రవేత్తలూ, ఆధునిక పారిశ్రామిక శక్తీ, ఉన్న దేశాలన్నీ అణ్వాయుధాలను తయారు చేయడం ప్రారంభిస్తాయి. ఇది మహోత్పాతమయిన అణ్వాయుధ మారణహోమానికి దారితీయవచ్చు.

"ప్రమాదకరమైన ఈ సమస్యను గురించి వెంటనే బహిరంగ విచారణను జరుపమని ఈటన్ తన లేఖలో సెనేట్ విదేశీసంబంధాల సంఘాన్ని కోరారు.

4 వ ఆంధ్రప్రదేశ్
వ్యవసాయ కార్మిక మహాసభ
తణుకు తాలూకా పెనుమంట్రలో
మే **25 - 26** తేదీలలో

అధ్యక్షులు:
శ్రీ గుంటూరు బాపనయ్య, యం. యల్. ఏ.

ప్రారంభకులు:
శ్రీ నండూరి ప్రసాదరావు
(అఖిలభారత కిసాన్ సభ నాయకులు, ప్రపంచ వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు)

ఉపన్యాసకులు:
శ్రీ మాకినేని బసవపున్నయ్య యం. పి.
శ్రీ తరిమెల నాగిరెడ్డి యం. పి.

ప్రతి బ్లాక్‌లో ఒక సమిష్టి వ్యవసాయ క్షేత్రం

స్థాపించేందుకు ఆంధ్రప్రభుత్వం నిర్ణయించినట్లు సహకారమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాదు, మే 19

ప్రస్తుతం ఆలోచనలో నున్న పథకం ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి అభివృద్ధి బ్లాకులోను ఒక సమిష్టి వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని రాష్ట్ర సహకార మంత్రి మెహదీ నవాజ్ జంగ్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ వెల్లడించారు.

ముమ్మందు నెలకొల్పనున్న సేవా సహకార సంఘాలు ఈ సమిష్టి క్షేత్రంతో పాటుగా నెలకొల్పబడతాయని ఆయన చెప్పారు.

కడప జిల్లాలోని బద్వేల్ తాలూకాలో ఇప్పటికే 21 సమిష్టి క్షేత్రం పనిచేస్తోందని, 500 ఎకరాల వైశాల్యంలో ఈ క్షేత్రాన్ని ఏర్పరచారని మంత్రి తెలియజేశారు ఇదేవిధంగా కొల్లేరు భూముల్లో కనీసం వెయ్యి ఎకరాల పరిమితిగల సమిష్టి క్షేత్రాన్ని నెలకొల్పడానికి పథకాలు తయారైవున్నాయని శ్రీ జంగ్ పేర్కొన్నారు. ఇటువంటి క్షేత్రాల్ని వరంగల్, ఖమ్మంజిల్లాలలోకూడ నెలకొల్పాలని అనుకుంటున్నా మన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం

శ్రీ జంగ్ ఇంకా ఈ క్రింది విషయాల్ని తెలియజేశారు:

ద్వితీయ ప్రణాళికా కాలం పూర్తయేనాటికి సాధ్యమైనన్ని ఎక్కువ సేవా సహకార సంస్థల్ని నెలకొల్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం. అయితే రిజర్వు బ్యాంకు ఆర్థిక సహాయ విధానం యొక్క పూర్తి రూపురేఖలు మనకు బోధపడిన తర్వాతనే వీటి నిర్మాణం త్వరితగతిని సాగుతుంది.

సేవా సహకార సంస్థలు పరపతి, గిడ్డంగి సౌకర్యాల నేర్పరచే కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వుండడం దృష్ట్యా కూడా ఈ అవసరం కల్గుతుంది.

రాష్ట్రంలో సమర్థవంతమైన బహుళార్థ సాధక సహకార సంస్థల నిర్వహణలో యిప్పటికే సహకార దృక్పథం యిమిడి వుండడంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో సేవా సహకార సంస్థల్ని స్థాపించడం తేలికేనని మంత్రిగారు చెప్పారు.

ప్రస్తుతంలో ఈ బహుళార్థ సాధక సహకార సంఘాలలో కొన్నింటిని సేవా సహకార సంఘాలుగా మార్చాల్సి వుంటుందన్నారు ఆర్వాత అనుభవంమీద మిగిలిన యితర సహకార సంఘాలను కూడా సేవా సహకార సంఘాలుగా మార్చవచ్చునన్నారు.

గ్రామీణ పరపతి సంఘాల విస్తరణ

తర్వాత జంగ్ గ్రామ పరపతి సంఘాల విస్తరణను గూర్చి ప్రస్తావించి యిలా అన్నారు:

చిన్న తరహా పరపతి సంఘాలను కొన్నింటిని పునర్నిర్మించాల్సిన అవసరంవుందని కేంద్రప్రభుత్వం సూచించింది. ఇప్పుడీవి మూడు సంవత్సరాల పాటు ప్రతి ఏటా 2,500 రూపాయల మేరకు రుణ వ్యాపారాన్ని సాగిస్తాయి. ఈ పథకం అమలుకు ప్రతి సంవత్సరమూ జరిగే ఖర్చులు సగం భరించడానికి కేంద్రం అంగీకరించిందని శ్రీ జంగ్ తెలిపారు.

* * *

లంక పార్లమెంటులో తన పక్షాధిక్యాన్ని నిలబెట్టుకోడానికి ప్రభుత్వ పార్టీ అయిన శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీ అయిదుగురు స్వతంత్రులను తన వైపు లాక్కుంది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

బి. ఏ., బి. యస్సి., బి. కామ్. డిగ్రీలు

వాల్తేరు, మే 18

1959 మార్చి - ఏప్రిల్ నెలలలో ఆంధ్ర విశ్వ విద్యాలయంచే జరుపబడిన బి. ఏ., బి. యస్సి., బి. కామ్, బి. యల్. ఆనర్సు పరీక్షలలో ఉత్తీర్ణులయిన విద్యార్థుల నెంబర్లు యీ క్రింద యివ్వబడినాయి.

బి. ఎ. డిగ్రీ పార్టు I

ఇంగ్లీషు

మొదటి శ్రేణి: లేదు.

రెండవ శ్రేణి: 230 641 68 861 990 1814 3067 3862 67.

మూడవ శ్రేణి: 2 3 4 5 7 8 9 11 13 14 15 16 19 20 22 23 24 29 30 31 32 33 36 38 41 42 43 44 46 47 62 68 69 70 71 73 75 85 86 87 88 91 91 98 100 01 03 04 05 06 08 09 10 11 15 16 25 27 28 29 32 33 35 38 39 40 41 42 43 44 45 48 49 50 51 53 54 55 58 59 60 61 62 64 66 98 206 10 14 31 37 38 39 40 41 43 44 45 46 47 48 49 50 57 58 60 61 63 64 66 74 75 77 81 83 85 86 87 91 93 95 99 300 01 02 03 05 13 35 42 43 44 45 48 49 56 57 58 59 60 61 62 63 65 68 69 70 71 72 73 74 76 77 408 04 07 08 09 13 14 19 21 22 23 24 25 26 27 29 30 32 33 35 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 86 87 89 90 91 92 94 95 96 97 98 99 500 01 02 04 05 06 08 09 10 11 12 13 13-ఎ 16-ఎ 17 18 20 21 22 23 24 25 27 28 59 60 61 63 64 65 66 67 68 71 72 74 75 76 77 78 79 80 81 82 83 84 86 87 89 90 93 94 95 96 97 610 12 15 17 19 20 21 22 23 29 31 32 34 35 37 39 40 50 51 55 57 61 62 64 65 66 69 70 71 73 74 76 78 95 700 06 08 09 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 32 33 34 36 41 42 45 50 51 55 58 59 60 61 63 64 65 78 79 80 81 82 83 84 86 87 88 91 95 96 99 800 01 02 05 20 21 22 25 26 27 28 29 30 31 32 43 44 46 50 51 53 55 58 59 60 61 62 63 65 66 68 69 70 71 73 75 79 81 82 83 84 86 87 88 89 90 91 92 95 97 99 900 01 02 03 04 06 07 08 41 42 43 46 49 55 62 63 66 68 69 70 71 73 89 91 94 95 99

1000 02 03 06 07 08 09 11 30 31 32 33 36 38 42 43 44 51 52 53 54 55 57 58 61 62 64 65 68 70 74 76 77 79 94 100 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 21 30 31 32 35 37 39 40 41 43 44 45 46 48 49 68 69 71 72 73 74 75 76 78 79 80 82 83 85 88 212 13 14 15 16 17 18 19 20 21 23 24 27 28 29 30 31 32 33 34 35 37 38 39 41 42 43 45 46 47 49 52 56 76 77 78 79 80 81 83 84 85 88 90 92 93-94 95 96 97 98 99 301 03 05 06 07 08 09 13 14 15 16 18 19 20 22 23 24 25 26 27 28 29 31 32 33 34 35 36 37 38 39 40 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 59 60 61 62 63 64 65 66 67 68 69 70 72 420 42 43 44 45 46 47 48 50 51 52 53 54 55 56 57 58 59 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 85 86 87 88 90 91 92 93 94 95 96 97 98 99 501 02 03 16 17 20 25 26 27 32 34 35 36 39 40 41 42 43 45 47 49 50 51 53 55 56 58 59 60 62 64 65 66 72 73 74 75 76 77 78 79 80 85 88 89 90 93 95 98 99 601 02 04 05 07 09 12 13 14 15 18 79 80 82 84 85 86 87 89 90 92 93 94 95 97 98 99 700 01 02 03 04 05 08 29 31 32 33 36 40 41 42 44 46 47 48 50 51 52 53 54 55 56 57 58 59 63 64 65 66 67 68 69 70 71 72 79 80 81 82 83 85 86 87 89 90 91 92 93 94 95 96 97 98 99 800 01 03 04 05 06 07 08 09 10 11 12 13 15 18 20 21 22 23 24 25 26 28 29 30 31 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 55 56 57 58 59 61 62 63 65 66 67 69 70 71 72 73 74 909 11 12 15 19 20 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 43 44 45 46 49 50 51 52 53 54 58 60 62 71 76 78 80 83 85 86 90 91 93 95 97 99.

2020 21 22 23 24 25 29 30 31 32 33 34 35 36 37 38 39 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 61 63 64 65 66 70 72 73 74 75 77 78 79 80 83 84 85 86 87 88 89 90 92 93 95 98 99 100 01 02 03 04 05 06 07 36 37 42 43 44 48 74 75 76 77 78 80 81 84 88 89 90 91 93 97 98 201 03 04 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 28 30 32 34 37 40 45 46 47 49 51 52 53 55 56 57 64 67 68 318 19 20 21 26 27 28 29 35 36 37 38 40 41 43 46 51 52 53 54 81 82 86 87 88 89 90 91 92 93 94 95 96 415 16 17 18 19 20 21 22 29 30 32 33 34 35 37 40 41 42 43 44 45 46 48 50 52 67 68 69 71 73 74 75 77 79 83 84 85 86 88 89 91 92 93 94 95 96 97 98 99 500 04 05 11 12 13 14 15 16 18 20 21 26 27 28 29 30 31 57 58 61 62 63 64 66 67 68 70 73 74 75 77 78 79 81 84 85 86 91 93 95 98 601 02 04 05 07 08 12 13 15 16 17 18 19 20 22 24 26 27 29 30 31 32 33 36 37 38 39 40 42 43 45 48 49 50 52 53 82 83 84 86 87 88 93 94 703 13 15 16 17 18 19 20 22 25 27 28 29 30 31 32 36 37 38 39 40 42 44 45 50 52 53 84 85 86 87 88 89 90 91 801 04 05 06 07 08 09 10 11 12 13 15 16 18 19 20 21 22 30 31 32 33 39 42 43 44 45 47 48 49 50 53 55 56 57 58 60 61 62 63 64 65 66 67 68 69 79 80 81 82 83 84 85 89 90 91 92 93 94 95 900 01 02 03 04 05 10 12 14 15 16 17 18 20 21 22 23 25 26 27 38 39 40 41 42 44 47 48 50 51 54 55 56 58 59 61 62 63 64 65 66 79 80 81 83 84 86 87 88 89 92 93 95 96 97 98 99.

3000 03 04 06 07 10 12 13 14 16 17 18 21 23 24 26 28 29 30 31 32 33 34 35 36 37 38 63 65 66 69 71 75 77 93 97 98 99 102 05 06 07 09 11 12 14 15 16 17 19 20 21 35 37 38 51 52 60 62 63 65 66 72 73 75 76 78 80 83 84 89 91 92 93 96 97 200 01 02 03 05 06 07 09 11 15 16 20 21 23 25 26 27 28 31 33 34 37 38 41 42 43 46 47 50 52 56 58 59 60 61 62 64 95 96 97 800 03 05 09 10 11 12 13 14 16 17 20 22 23 24 25 27 28 29 30 31 32 33 34 35 36 40 41 42 45 46 66 67 70 71 72 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 400-01 03 04 06 08 09 29 30 30-ఎ 33 37 50 51 52 53 54 55 56 57 59 60 62 63 64 65 67 68 69 70 71 72 74 75 76 77 83 84 85 86 88 89 90 91 92 93 94 95 96 97 98 99 501 02 03 04 05 06 07 08 09 13 14 15 16 17 18 19 20 25 26 29 30 31 46 47 48 49 50 51 52 53 54 55 56 58 59 60 61 62 63 64 65 66 67 68 70 75 76 77 80 81 82 88 90 92 93 95 96 97 98 99 600 01 02 03 04 05 07 08 09 11 12 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 38 41 43 46 47 48 50 51 53 54 57 59 61 62 64 66 70 71 73 76 77 78 80 82 83 86 87 89 90 92 709 10 11 15 16 17 18 19 20 22 23 40 41 43 45 46 49 50 51 52 55 56 57 58 59 62 65 67 70 71 72 73 75 78 79 85 86 88 90 91 92 93 94 95 800 01 02 03 04 12 13 49 51 68 70 71 78 79 82 83 84 89 90 91 94 904 02 06 09 11 12 13 14 15 16 17 18 19 21 22 23 76 77 78 81 82 83 84 85 91 93 94 96.

4008 09 14 24 25 26 27 29 30 31 34 35 37 39 40 41 42 44 45 46 48 53 55 57 59 108-ఎ 12 14 19 20 22 23 24 26 28 29 30 31 32 34 40 41 43 47 49 50 51 52 53 57 59 61 64 68 70 72 74 75 76 77 78 79 81 202 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 29 32 34 36 41 42 43 44 50 51 52 53 54 56 57 60 61 62 63 64 65 67 68 71 75 76 77 79 80 84 87 88 89 90 92 93 94 95 97 98 301 03 04 05 07 09 10 12 19 46 47 51 52 58 59 61 63 65 66 67 68 69 70 71 74 75.

ఈ క్రింది నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును. 242 304 66 488 611 75 703 01 05 07 85 89 852 56 57 67 998 1358 1424 1544 2200 2254 2560 2635 2916 53 3019 402 511 512 587 589 610 656 691 761 764 787 874 4050.

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు నిలుపుదల చేయబడినవి: 259 638 710 1801 1802 1912 2465 501 609 635 709 711 817 859 994 3487 688 721 744 781 4019 49 [illegible] 100.

పార్టు II ఎ

(సెకండ్ లాంగ్వేజి)

మొదటి శ్రేణి: 2 430 780 2075 98 483 485 3209 97 476 709 960 మరియు 4205.

రెండవ శ్రేణి: 3 5 7 22 30 31 47 75 129 45 220 301 58 76 85 404 58 59 508 13 614 61 700 74 78 83 87 888.

1105 09 10 16 21 84 1231 33 43 1308 09 63 1462 71 83 1503 22 1662 95 1909 2023 70 72 86 97 99 2100 05 78 88 90 2208 2327 81 86 88 2415 19 30 84 86 92 95 96 97 2514 73 98 2612 15 30 82 83 84 85 86 88 2920 23 86 89 3030 67 3178 93 97 3241 3300 13 3540 48 52 3624 83 84 3803 3958 61 4202 11 16 56 78 95.

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 వాద్యసంగీతం; 6-40 భక్తిరంజని; 7-0 తె.వా; 7-10 జయలక్ష్మి సంతానం (హైదరాబాద్ ఎ నుండి రిలే); 7-40 గాంధీదర్శనం [గ్రా. రి.] (హైదరాబాద్ ఎ నుండి రిలే); మధ్యాహ్నం: 12-30 లలితసంగీతం [గ్రా. రి.]; 1-0 కార్మికులకు; 1-30 గానలహరి [గ్రా. రి.]; 1-50 (తె వా); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు; 7-30 టి ఎస్. స్వామినాథపిళ్లై: వేణువు. (మద్రాస్ నుండి రిలే); 8-00 బుద్ధపూర్ణిమ; 9-30 లలితసంగీతం: వి లక్ష్మి; 9-50 మంచి రాజు సత్యనారాయణ; 10-30 సమాప్తి.

హైదరాబాద్

ఉదయం: 6-30. సుప్రభాత్; మధ్యాహ్నం: 12-30 జయలక్ష్మి సంతానం; 1-0 విజయవాడరిలే; 2-50 (తె. వా); 2-0 వీణ: నిలయ విద్వాంసుడు; సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 కర్ణాటక సంగీత కచేరి; 9-15 బుద్ధపూర్ణిమ; 9-30 లలిత్ సంగీత్; 11-0 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, మే 20

(మధ్యాహ్నం 1 గం॥ ధరలు)

బంగారం ధరలు

తులము: గినీ		121 0 0
మారాసు		119 8 0
సవరను		79 8 0
వెండి: 100 తులాలు		193 0 0
తులము		2 0 0

ధాన్యం ధరలు

24 [illegible]		రు 29 0 0
వంకసన్నాలు		26 8 0
12 [illegible]		25 12 0
అక్కుళ్లు		24 12 0
[illegible]		25 8 0

బియ్యం ధర

24 [illegible]		68 0 0
వంకసన్నాలు		63 0 0
12 [illegible]		60 0 0
అక్కుళ్లు		58 0 0
[illegible]		60 0 0

అపరాల ధరలు

మినుములు 240		57 0 0
కందులు	60/-	55 0 0
పెసలు		60 0 0
పచ్చపెసలు 280		62 0 0
పచ్చపెసలు పొట్టవి		62 0 0
శనగలు [illegible]		47 0 0
,, [illegible]		41 0 0
ధనియాలు [illegible]	51/-	56 0 0
ఉలవలు	38/-	42 0 0
ఆముదాలు		46 0 0
పంచదార (పురయ్యాటు)		114 0 0
కొబ్బరినూనె డబ్బా		88 12 0
[illegible]		8 8 0
బెల్లం మణుగు	6-0-0	9 0 0
మిర్చి ,,	20-0-0	27 0 0
[illegible] ,,	1-8-0	1 11 0
చింతపండు ,,	17-0-0	12 8 0
[illegible] ,,		36 0 0
[illegible] 177		
[illegible]		70 0 0
[illegible]		72 0 0
ఆవనూనె మణుగు		19 13 0
[illegible] 160 [illegible]		28 4 0
కొబ్బరికాయలు 1000 మద్రాసు		225/-
[illegible] 100		97 0 0
[illegible]		90 0 0
తవుడు రెండవ పట్టు		12 0 0
మూడవ పట్టు		13 0 0

సోవియట్ దేశంతో సాంస్కృతిక సహకారం

ఇరాకీ పత్రికల హర్షం

బాగ్దాద్, మే 14

నిన్న యిక్కడ, ఇరాక్ సోవియట్ దేశాల మధ్య జరిగిన సాంస్కృతిక ఒడంబడిక గురించి ఇరాకీ పత్రికలు వ్యాఖ్యానించాయి. ఈ రెండు దేశాల మధ్య మైత్రి, వ్యాపార సంబంధాలు, మరింత బలపడటానికి, శాంతికి యీ ఒప్పందం అత్యంత ప్రాముఖ్యం గలదని ఈ పత్రికలు వ్రాశాయి.

'అల్ బిలాద్' అనే వార్తాపత్రిక యిలా వ్రాసింది:

"వలసవాద తొత్తుల పాలననుండి, జాతీయ అభివృద్ధి నిరోధకశక్తులనుండి మనల్ని విముక్తి చేసిన జూలై 14 వ తేదీ విప్లవంవల్ల ఇరాకీ ప్రజలు సామ్యవాద శిబిరదేశాలతో సమానత్వ ప్రాతిపదికపై, రాజకీయ, వ్యాపార సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పు కోగలిగారు.

ఇప్పుడు మనం వారితో నిజ మిత్రులవలె కలిసి ప్రయోజనాల కోసమై సహకరిస్తున్నాము... ఈ హృదయ పూర్వకమైన ఉదార స్నేహమైత్రిని ఇరాకీ ప్రజలెన్నటికీ మరువజాలరు"

బాగ్దాద్ మేయర్ అబ్దుల్ మజీద్ హసన్‌తో, ఇరాక్‌కూ సోషలిస్టు దేశాలకూ మధ్య యిటీవల జరిగిన ఒడంబడికలపై ఆయన అభిప్రాయాలగురించి ఒక ఇంటర్వ్యూ "ఇత్తిహాద్ అష్‌షాబ్" అనే పత్రికలో యివాళ వెలువడింది. అందులో ఆయన యిలా అన్నారు: "ఇరాక్‌కూ సామ్యవాద దేశాలకూ మధ్య సాంస్కృతిక ఒడంబడికలు జరగడం స్వాతంత్ర్య ప్రాతిపదికపై విద్యా సాంస్కృతిక వికాసాలలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుంది. సామ్రాజ్యవాదంతో మైత్రి నడిపిన్న వారికి మాత్రమే ప్రయోజనకరమయిన సామ్రాజ్యవాద సంస్కృతినుండి ఇరాకీ ప్రజలు బయటకి వచ్చారని ఈ ఒప్పందం స్పష్టం చేస్తోంది. సామ్రాజ్యవాద దేశాల ప్రజలతో మన ప్రస్తుత సంబంధాలవల్ల, అనేక సంవత్సరాల పాటు మనమున్న దుస్థితినుండి మనం వైకిరాగలుగుతామన్నది నిస్సంశయం."

శ్రీ పినిశెట్టి, అల్లు రామలింగయ్య గార్లకు సన్మానం

తాడేపల్లిగూడెం, మే 11

సినీ రచయిత శ్రీ పినిశెట్టి శ్రీరామమూర్తి, సినీ హాస్యనటుడు శ్రీ అల్లు రామలింగయ్య గార్లకు పెంటపాడు యువజనబృందంవారు ఇటీవల సన్మానం జరిపారు. ఈ సభకు హాస్యనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్య గారు అధ్యక్షత వహించారు. సంగీత దర్శకులు శ్రీ ఘంటసాల వరపత్రము లిచ్చి సన్మానించారు.

శ్రీ ఘంటసాల ఇలా అన్నారు. "రచయితయేగాక నటుడు కూడా అయి వ్రాసిన రచన సినిమాకుగాని, నాటకానికిగాని ఎంతవిలువ, ఖ్యాతి, పటుత్వం తెచ్చిపెట్టుందో పినిశెట్టి రచించిన సినిమాలనూ, పల్లెపడుచులాంటి నాటకాలనూ చూచిన ప్రజానీకం మరువజాలరు. పినిశెట్టి రచించిన అనేక సినిమాలు స్వర్ణోత్సవాలు జరుపుకున్నవి. పల్లెపడుచులాంటి నాటకం ప్రముఖ సినీకళాకారులు పృథ్వీరాజు లాంటివారిచే మన్నన పొందింది. అటువంటి కళాకారుని సన్మానించుటకు చాలా సంతోషం. అలాగే సినిమాకుగాని, నాటకంలో గాని హాస్యం చాలా గొప్పది. ఆ పాత్రను నిర్వహించుట అందరికల్లా కాదు. హాస్యనటులలో సుప్రసిద్ధుడైన శ్రీ అల్లు రామలింగయ్యను కూడా సన్మానించుటకు ఎంతో సంతసించుచున్నాను" అన్నారు.

తరువాత పురజనుల తరఫున సినీ [illegible] మాట్లాడుతూ పినిశెట్టిగారి రచనలను, నటనా చాతుర్యాన్ని వివరించారు.

తరువాత సన్మానానికి శ్రీ అల్లు రామలింగయ్య, పినిశెట్టిగార్లు ఉచితరీతిని కృతజ్ఞత తెలిపారు.

తరువాత, శ్రీ పినిశెట్టి రచించిన "అడది", "పల్లెపడుచు" నాటకాలు ప్రదర్శింపబడ్డాయి.

వీరవాసరం హైస్కూలు పాత విద్యార్థిసంఘం

వీరవాసరం, మే 18

శ్రీ ముదునూరు రామకృష్ణమ్మ బోర్డు హయ్యర్ సెకండరీ స్కూలు పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖామంత్రి శ్రీ గ్రంధి వెంకట రెడ్డినాయుడు గారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ ప్రభాకరరావు గారు కార్యదర్శి నివేదిక సమర్పించారు. శ్రీయుతులు కె. యస్. రామా, వి. కృష్ణమూర్తి, యర్రమిల్లి నారాయణమూర్తిగార్లు మాట్లాడారు. రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ నాచు వెంకట్రామయ్యగారు బహుమాన ప్రదానం చేశారు.

బంజరు సాగుదార్లపై పెనాల్టీ రద్దుచేయాలి

కోవూరు తాలూకా వ్యవసాయ కార్మికసంఘ విజ్ఞప్తి

కోవూరు, మే 15

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వ్యవసాయ కార్మికసంఘ జనరల్ బాడీ సమావేశం శ్రీ పసుపులేటి సుబ్బయ్య గారి అధ్యక్షతను నిన్న కోవూరులో జరిగింది.

తాలూకాలోని 16 గ్రామసంఘాల నుండి 40 మంది ప్రతినిధులు హాజరైనారు.

జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ స్వర్ణ వేమయ్య ఎం. ఎల్. ఏ, జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ షేక్ కాలేషా, శ్రీ బసావరెడ్డి శంకరయ్య ఎం. ఎల్. ఏ. గార్లు కూడా సమావేశంలో పాల్గొని తగు సలహాలిచ్చారు.

సంఘనిర్మాణపద్ధతిని పరిశీలించిన మీదట తాలూకా సంఘానికి శ్రీ [illegible] దేవదత్తం అధ్యక్షులుగానూ, శ్రీ షేక్ రంగయ్య కార్యదర్శిగానూ, మరి 13 మంది కార్యవర్గ సభ్యులుగానూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. జిల్లా రాష్ట్ర సభలకు 8 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

జమాబంది సందర్భంలో తాలూకా పలుమూలలనుండి వచ్చే అర్జీదార్లకు అర్జీలు వ్రాసిపెట్టుటకు, అర్జీలను జమాబంది ఆఫీసరుకు వివరించి చెప్పుటకు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

30 మంది [illegible] జమాబంది ఆఫీసరుగారికి, తహశీల్దారు గారికి విజ్ఞాపనపత్రం సమర్పించారు.

బంజరు సాగుదార్లపై విధించిన పెనాల్టీలను రద్దుచేయాలని, కలిగిరి రెవిన్యూ ఫిర్కాలో నీరు పుష్కలంగా వుండి, పూటలకొద్దీ నీరు పండిపోతుండగనుకూడా, పర్మిషన్ లేకపోయినా కొన్ని గ్రామాల రైతులు రెండోకారు వైపు నాట్లు వేశారనీ, అట్టి వారిపై విధించిన పెనాల్టీలను రద్దుచేయాలని, పెనాల్టీ ద్వారా ప్రభుత్వానికి ఎక్కువడబ్బు రాబట్టాలన్న వైఖరి మాని, అధిక ఉత్పత్తిని ప్రోత్సహించాలన్న ధోరణితో అధికారులు ఆలోచించాలని ఈ విజ్ఞప్తి పత్రములో కోరారు.

సంఘ ప్రాతినిధ్యం గుర్తించాలని, ప్రభుత్వభూములలో ఇప్పుడు వేసుకున్న వారి విషయం విచారించి, ఆక్షేపణలేని వాటికి పట్టాలివ్వాలని కొన్ని గ్రామాల్లో చాలాకాలంగా నివేశనస్థలాలు పొందియున్న ఇళ్ల స్థలాలకు కూడా [illegible] చేయడం న్యాయం కాదని, ఆక్రమణలకు వెంటనే గ్రామకంఠంక్రింద మార్చాలనికోరారు.

జమాబంది ఆఫీసరు, తహశీల్దారు గార్లు సావధానంగా విని, వీలైనంతవరకు సహాయం చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

కృష్ణా సిమెంటు కార్మికుల సమ్మె

బోనసు యివ్వనందుకు నిరసనగా ఒక గంటసేపు

విజయవాడ, మే 18

ఎ. సి. సి. మేనేజిమెంటువారు ప్రతిసంవత్సరమూ కార్మికులకు యిస్తున్న మూడవనెల బోనసు యివ్వనందుకు నిరసనగా 14 వ తేదీ సాయంత్రం 4 గంటలనుండి 5 గంటలవరకు కృష్ణాసిమెంటు కార్మికులు "టూల్సు డౌను సమ్మె" చేశారు. గుమాస్తాలతో సహా కార్మికులంతా పాల్గొన్నారు.

సాయంత్రం 5 గంటలకు శ్రీ యన్ వి. రంగారావుగారి అధ్యక్షతను సమావేశం జరిగింది. సమావేశములో శ్రీ యం. వెంకటేసు, పి. సోమసుందర్రావు, వి. శివరామకృష్ణయ్య గార్లు మాట్లాడిన పిదప ఎ. సి. సి. మేనేజిమెంటు యీ సంవత్సరము మూడవనెల బోనసు యివ్వనందుకు తీవ్ర అసమ్మతి తెలియచేస్తూ తీర్మానించారు. రు.500 లలోపు జీతము తీసుకొనేవారందరికీ మూడవనెల బోనసు యివ్వాల్సిందిగా కోరారు.

మరో తీర్మానంలో సీనియర్లకు ప్రమోషనులు యివ్వనందుకు మేనేజిమెంటు చర్యను ఖండించారు. ఆయా డిపార్టుమెంటుల్లో సీనియార్టీని [illegible] కోరారు.

మద్రాసులో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ కార్మికుల సమ్మెను బలపరుస్తూ, మద్రాసు ప్రభుత్వము జోక్యము కలుగజేసుకొని వెంటనే పరిష్కరించవలసినదిగా మరో తీర్మానం చేశారు.

పెనుగొలను యువజనసంఘ ఎన్నికలు

పెనుగొలను, మే 16

తిరువూరు తాలూకా పెనుగొలను గ్రామయువజనసంఘ సమావేశం శ్రీ శీలం సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది.

రాత్రి 40 మంది యువకులు సమావేశానికి హాజరైనారు. ఈ సమావేశంలో జిల్లాయువజనసంఘ కమిటీ సభ్యులు శ్రీ భోగానాథంగారు యువజనసంఘ ఉద్దేశాలను గురించి, జిల్లాయువజన మహాసభలో ఆమోదించిన సంఘ నిబంధనావళిని గురించి వివరించారు.

అనంతరం శ్రీ [illegible] అధ్యక్షులుగాను, [illegible] కార్యదర్శిగాను, [illegible] కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నాగార్జునసాగర్ వద్ద అగ్నిప్రమాదం

విజయపురిసౌత్, మే 18

ఇక్కడ [illegible] కాఫీహోటళ్లు, బట్టల దుకాణాలు, కిరాణా దుకాణాలు, కార్మికులయిళ్లు అగ్ని ప్రమాదమునకు గురి అయ్యాయి. సుమారు 3 వేల రూపాయల వరకూ నష్టం సంభవించిందని అంచనా.

ఇక్కడకు 3 మైళ్ళ దూరంలోవున్న నాగపరెడ్డి కంట్రాక్టరు క్యాంపులో అగ్నిప్రమాదం జరిగి 80 ఇళ్ళు కాలిపోయాయి. ఇందులో [illegible] కూడా వున్నాయి.

కావలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం

కావలి, మే 18

నెల్లూరుజిల్లా కావలి తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల సమావేశము నిన్న కావలిలో శ్రీ పోతుగారు రామయ్యగారి అధ్యక్షతను జరిగింది. సమావేశంలో జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ షేకు కాలేషాగారు సంఘనిర్మాణమూ, వ్యవసాయ కార్మిక సమస్యలూ, పోరాట రూపాలు మొదలగు విషయాలను వివరించారు.

తరువాత ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. తాలూకా వ్యాపితంగా కార్యకర్తలు తిరిగి సభ్యత్వం చేర్పించి 15 గ్రామ సంఘాలను ఏర్పాటు చేయాలనీ, తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభను బోడగుడిపాడు గ్రామంలో జూన్ 13, 14 తేదీలలో జరపాలనీ నిర్ణయించారు.

బందరులో వరకట్న నిషేధ సభ

బందరు, మే 18

నిన్న సాయంత్రం యిక్కడ టౌను హాలులో వరకట్న నిషేధ సంఘం ఆధ్వర్యమున ప్రచారసభ జరిగింది. శ్రీ కొడాలి ఆంజనేయులు గారు అధ్యక్షత వహించారు. వరకట్నాలు నిర్మూలించబడాలంటే కేవలం పురుషులలో మార్పు రావడమే కాక స్త్రీలలో కూడా చైతన్యం కలగాలనీ, కట్నాలు కోరేవారిని వివాహం చేసుకోము అని స్త్రీలు దీక్ష బూనాలని అధ్యక్షులన్నారు.

తరువాత శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి గారు ప్రసంగిస్తూ విద్యార్థులలో మార్పు కలగాలన్నారు. శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడుగారు క్రమక్రమేణా ప్రజాభిప్రాయంలో మార్పు తీసుకొనిరావాలన్నారు. శ్రీ డి. రాఘవరావుగారు ఉద్యమ చరిత్రను వివరించారు. డాక్టరు కుప్పా వెంకటరామశాస్త్రిగారు పట్టి దురాచారాలు కేవలం శాసనాల ద్వారానే పోవనీ, సంఘంలో నైతికమైన మార్పు వచ్చుటకు కృషిచేయాలన్నారు. శ్రీ నాయుడు నాగేశ్వరరావుగారు మధ్యతరగతి కుటుంబీకుల ఇక్కట్లను వర్ణించారు. స్థానిక కమిటీ కార్యదర్శి శ్రీ విడియాల చంద్రశేఖరరావుగారు బందరులో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న కృషిని వివరించారు. తరువాత రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ తలగడదీవి రామారావుగారు మాట్లాడుతూ దేశవ్యాప్తముగా వేళ్ళూనుకొనిపోయి వున్న యీ దురాచారమును సమూలముగా నిర్మూలించుటకు ప్రజలంతా సహకరించాలని అభ్యర్థించారు. తదుపరి శ్రీ కోల్లపర్తి నరసింహారావుగారు(మునిసిపల్ చైర్మన్) అధ్యక్షులుగా, డాక్టరు కుప్పా వెంకటరామశాస్త్రిగారు ఉపాధ్యక్షులుగా, డి. రాఘవరావుగారు కార్యదర్శిగా, మాకినేడి రంగనాథరావుగారు సహాయ కార్యదర్శిగా, కుమారి శ్రీనివాస విమలాదేవి గారు కోశాధికారిగా, మరో పదిమందితో పట్టణకమిటీ ఏర్పాటు చేయబడింది.

లేఖలు

అనంతపురం ఆస్పత్రి అధ్వాన్న స్థితి

ఆర్యా! అనంతపురం గవర్నమెంటు జనరల్ హాస్పిటల్లో రోగులు ఎండ వేడికి తాళలేక విలవిలా మాడిపోతున్నారు. [illegible] రోగనివారణ కొరకు వచ్చిన వృద్ధులు, పిల్లలు కూడా ఇబ్బందిగా వున్నారు.

నాకు కలిగిన బాధ, వ్యాధి సంబంధించి మూత్రపిండ వ్యాధికి చేరాను. నామిత్రులు బంధువులు పై జనరల్ హాస్పిటల్లో చేర్చారు. అడ్మిట్ చేసింది 5-5-59 తేదీన. డిశ్చార్జి 9-5-59 న. ఈ మధ్య నాల్గురోజులు కాలం అగ్ని గుండం నుండి బైటపడినంత పని జరిగింది.

ఆంధ్రప్రభ యజమాని చర్యకు నిరసన

విజయవాడ, మే 16

విజయవాడ పట్టణ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ డి. లక్ష్మణరావు గారు యీ విధముగా వ్రాస్తున్నారు:

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికల కార్యాలయాల సిబ్బంది వారిచే కొనసాగింపబడుచున్న న్యాయమైన సమ్మెను తొలగించి వారి కోర్కెలను [illegible] లకుగాను పై పత్రికల నిర్వాహకాధికారి గోయెంకా [illegible] పోలీసులతో కాలగాపన చేయుట సమ్మెను విచ్ఛిన్నం చేయుట పూనుకొని పత్రికలను విడుదల చేయగలందులకు ఖండించుచున్నాము.

రాచకొండ

రాచకొండ, మే 16

మార్కాపురం తాలూకా రాచకొండ గ్రామములో తాలూకా రైతు సంఘం ఆధ్వర్యాన నిన్న బహిరంగసభ జరిగింది. తాలూకా రైతు సంఘాధ్యక్షులు గోను పాపిరెడ్డిగారు ఉపన్యసించారు. నానాటికి రైతాంగం పై పెరుగుచున్న పన్నుల విధానాన్ని, ప్రభుత్వముయొక్క అభివృద్ధి నిరోధక చర్యలను గూర్చి ఆయన విమర్శించుతూ, కేరళలో జరుగు అభివృద్ధి పనులను గూర్చి మాట్లాడారు. మరి రైతులు అందరు సమైక్యమై రైతు సంఘములో చేరి తమ కోర్కెలను సాధించుకోవాలి అని రైతాంగమునకు ప్రబోధించారు.

అమెరికన్ ప్రొఫెసర్‌చే సోవియట్ జీవిత పరిశీలన

మాస్కో, మే 15

హార్లన్ [illegible] నాయకత్వాన ప్రస్తుతం సోవియట్ దేశంలో పర్యటిస్తున్న మిచిగన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక ప్రతినిధివర్గం తిరిగి మాస్కో చేరుకున్నది. ఈ ప్రతినిధివర్గం సోవియట్ దేశ ఉన్నత విద్యావిధానాన్ని, సాంస్కృతిక జీవితాన్ని పరిశీలిస్తూ లెనిన్‌గ్రాడ్, కీవ్, తాష్కెంట్, సమర్కండ్, ఇర్కుట్స్‌లలో పర్యటించారు.

సోవియట్ ప్రజల జీవితాన్ని పరిశీలించడానికి ఈ ప్రతినిధివర్గం మరో వారంరోజులపాటు మాస్కో లో వుంటుంది.

ఈ శోధనలో [illegible] నాకు డిశ్చార్జి యిచ్చిన సర్జన్ డి. ఆర్. ఓ. [illegible] గారికి ధన్యవాదములిచ్చి బైట పడ్డాను.

నేనున్న వార్డు మెయిన్ వార్డులోని వార్డులపై కప్పు సిమెంటు రేకులు (రేకులు) కప్పబడినవి. క్రింద ఇనుప మంచాలు, వార్డు చుట్టూ కట్టుకొన్నట్టు కిటికీలు. విపరీతమైన ఎండవేడి (వడ గాడ్పులు) కిటికీలగుండా కొలిమి గాలిలాగుంటాయి. పైరేకుల వేడి క్రింద ఇనుపమంచాలు పరుపుల వేడితో రోగుల బాధ చెప్ప వలవి కాదు.

నేను వుండిన మెయిన్ వార్డులో 8 రోజులకు 5 శవాలు బైటికి వెళ్లినవి. ఈ ఆసుపత్రిలో రోగం కంటే వడగాడ్పుల దెబ్బతో ముందుగా చచ్చిపోవుటం సంభవించుచున్నదని నేను అనుకొన్నాను. నేనుకూడా యింకా నాల్గు రోజులు ఆసుపత్రిలో వుండివుంటే ఖచ్చితంగా కాటికిపోయిన సమయం వచ్చిన కిటికీ వైనా వుండేవాడి ననుకుంటాను.

తనిఖీకని వచ్చిన లేడీ డాక్టరు రోగుల మంచి చెడ్డలు విచారించే దానికి బదులు విసనకర్రలమీద దాడి ప్రారంభించేది. ఆ దాడికి తట్టుకోలేక విసనకర్రలను మంచాలకింద పరుపుల కింద దాయడం రోగులకు ఒకపని అయిపోయింది. ఫ్యాన్లు వేయించవచ్చుగదా అని మెడికల్ ఆఫీసరుగారికి విజ్ఞప్తిచేస్తే రోగులకు యిచ్చేవారుంటే అలాగే చేయిస్తామని ఆయన సమాధానం చెప్పారు. కేవలం గిరాకీ పద్దులకోసమే తప్ప పనికారదని, రోగులకు సమపాలుగా చూడడం తమ ధర్మమని యీ ఉద్యోగులు గుర్తించినట్లు తోచదు.

జిల్లా హెడ్‌క్వార్టరు యిది పెద్ద ఆసుపత్రి. ఈ ఆసుపత్రికి ఆదర్శ గూరపంనుండి రోగ నివారణకు వచ్చే జనసంఖ్య చిన్నదికాదు. ఈ వచ్చిన సంఖ్యలో రోగాలకు మించి వేడి గాడ్పులకు ఆగలేక తిరోగమించినవారు వెయ్యి సంఖ్యలో కూడా లేకపోలేదు. వారం రోజులలోనే నేను విన్నంతవరకు 20 మందికి మించి జనిపోయిన రోగులున్నారు. అనుగ్రహ వాతావరణాన్ని తట్టే వడగాడ్పులు కూడా జనిపోవడానికి కారణమై వుండవచ్చును.

ఏది ఏమైనా ఆసుపత్రికి సంబంధించినంతవరకు అనంతపురంపుర ప్రముఖులు ఆసుపత్రి అధ్వాన్న పరిస్థితులను ఎక్కువగా ఎంచుకోవలసి వున్నది. ఇక్కడ మేధావి వర్గాలకు చెందినవారు, రాజకీయపార్టీల ప్రముఖనాయకులు, ఉన్నతాధికారులు, పట్టణ వ్యాపారస్థులు, ప్రజాసంస్థలు సాయుత్వం వహించువారు ఇందుకు కారణం అయి వున్నారు. అందరి కృషి వల్ల యీ ఆసుపత్రి చక్కబడగలదని భావించేదే ఎప్పటికైనా మేలుకుంటారని.

ఇట్లు,

యస్. [illegible] నాయక్,

అనంతపురం - 11-5-59

ఇళ్లస్థలాలపై ఇబ్బంది

గాడిపర్తి తాలూకా చాగవల్లి, మొక్కలపల్లె గ్రామాల రైతులు, కూలీలు యిండ్ల స్థలాల కొరకు ప్రభుత్వమునకు 1953 సంవత్సరంలో అర్జీలు యిచ్చుకొన్నారు. ఈ రెండు గ్రామాల్లో గ్రామనత్తం భూమి సుమారు 4 ఎకరములున్నది. ధనికులు వాటిని ఆక్రమించుకొని కూర్చున్నారు. ప్రజల అర్జీలపై ప్రభుత్వం 1955 సంవత్సరంలో యాక్షన్ తీసుకొని పెనాల్టీవేయగా 1864 ఫసలీ జమాబందిలో ఆక్రమణదారులందరు భూమిని వదులుకోగలమని వ్రాసియిచ్చినారు. పెనాల్టీ కట్టలేదు. వీరికి గ్రామకంఠం అనుకొని ఒక్కో భూములు కూడా వున్నాయి. కాని ప్రభుత్వ శాఖకు కలవారు భూమి వదలలేదు. ఆంధ్ర మంత్రివర్గానికి కూడా అర్జీలు చేశారు. కాని వారిది దొంక్కడా న్యాయమని నిర్ణయించలేదు. ఇందులో కాంగ్రెస్ యం. ఎల్. ఏల జోక్యం వున్నది. రికార్డు న్యాయాన్ని అనుసరించి తీర్పు ఇవ్వక, ఇంక ప్రజల పక్షం తగ్గింది. ఈ ఆక్రమణదారుల కాలంలోను అక్కడ ధనికులు తీవ్ర ప్రజలను పెట్టిన యిబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

4 నెలలక్రితం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆంధ్ర మంత్రివర్గం ఉత్తర్వు పంపింది. కాని రికార్డు పంపలేదు. వెంటనే ఎవిక్షన్ చేయుమని ఉత్తర్వు పంపలేదు. ఇంతకు ముందు 1407 జి. ఓ. ప్రకారం తహశీల్దారుకు అధికారమున్నప్పటికి యిటీవల ఆక్రమణదారుల తొలగించవద్దని కలెక్టరు జి. ఓ. పంపారు. దీనివల్ల తాలూకా తహశీల్దారు ఎవిక్షన్ చేయరాదంటున్నారు కలెక్టరుకు రాశామనీ, ఉత్తర్వు రాలేదనీ చెబుతున్నారు. 4 నెలలైనా ఉత్తర్వు తిరిగిరాలేదు. 6సంవత్సరాలైనా ప్రభుత్వభూమిని ప్రజలకు పట్టా యివ్వలేకపోతే హరిజనోద్ధరణ, సోషలిజం అనేది ఎందుకు చెప్పుకొంటున్నట్లో అర్థంగావడం లేదు. కావున ప్రభుత్వం యిప్పటికైనా వెంటనే తాలూకా ఆఫీసుకు ఎవిక్షన్ తెలియజేసి, ఉత్తర్వు పంపాలని కోరుతున్నాను.

వి. వెంగమనాయుడు,

తాలూకా కమ్యూనిస్టుకమిటీ

కార్యదర్శి: గాడిపర్తి.

చిత్తూరులో కాలేజీ పెట్టాలి

జిల్లా ప్రథమ యువజనోత్సవాలలో విజ్ఞప్తి

కట్టమంచి, మే 16

చిత్తూరుజిల్లాలో యువజనోత్సవ సందర్భంలో ఈ నెల 8, 9, 10 తేదీలలో ఆటలపోటీలు, వైజ్ఞానిక ప్రదర్శనాలు అతివైభవముగా కట్టమంచిలో జరిగినవి. పై కార్యక్రమములో 16 సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. ఆటల పోటీలలో 60 టీములు పాల్గొన్నాయి. 8 వ తేదీ ఉదయం 7 గంటలకు రాష్ట్ర యువజన సమాఖ్య కార్యవర్గ సభ్యులు శ్రీ ఎ. వెంకటరెడ్డిగారు యువజన పతాకాన్ని ఆవిష్కరించారు. 10 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు శ్రీ టి.జి. బాలకృష్ణారెడ్డి, బి. ఏ., బి. ఎల్. గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణగారు యీనాటి యువతీ యువకులు సుస్థిర సమాజాలకు [illegible] దేశసేవకై దీక్ష బూనాలని ఉపన్యసించారు.

తర్వాత చిత్తూరుజిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఎ. పి. వజ్రవేలుగారు పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. ఈ నాడు యువతీ యువకుల కర్తవ్య కార్యక్రమములను గూర్చి ఎ. పి. వజ్రవేలు, బి. కేశవులుగార్లు మాట్లాడారు. తర్వాత గిరింపేట జూపిటర్ బాలానందం సంఘంవారిచే వైజ్ఞానిక ప్రదర్శనము అతివైభవముగా జరుపబడినది. పై సభలో 2 వేలమంది ప్రజలు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశం

రాత్రి శ్రీ టి. బాలకృష్ణారెడ్డి, బి. ఏ., బి. ఎల్. గారి అధ్యక్షతన జిల్లా కార్యకర్తల సమావేశము జరిగినది. పై సమావేశములో జిల్లాలో వుండగల యువజన కార్యకర్తలు 60 మంది పాల్గొని వివిధ సంఘాల వివరములు మాట్లాడిరి. తర్వాత రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి, వాసిరెడ్డి సత్యనారాయణగారు జిల్లా మహాసభలు, రాష్ట్ర యువజన మహోత్సవము, ప్రపంచ యువజన మహోత్సవము, ఆల్ యిండియా యువజన మహోత్సవము గురించి, ఈనాడు యువకుల కర్తవ్యాలను గురించి చాలా విపులంగా రిపోర్టు యిచ్చిరి.

తర్వాత జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ ఎన్నిక జరిగింది. కమిటీ సభ్యులు:

శ్రీ టి. బాలకృష్ణారెడ్డి, బి.ఏ.,బి.ఎల్. గారు అధ్యక్షులు, ఎస్. బాలసుబ్రమణ్యంగారు వైస్ ప్రెసిడెంటు, ఎ. వెంకటరెడ్డిగారు కార్యదర్శి, యం. రెడ్డిఅప్ప సహాయకార్యదర్శి, కె. ఎస్. కృష్ణారెడ్డి కోశాధికారి రామచంద్రన్, [illegible], యస్. కాళత్తి, [illegible], ఏ. రామస్వామిరెడ్డి కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. జిల్లాలో వుండగల కార్యకర్తలు [illegible] చేసికొనుటకు వైకముఖ్యమైన బాధ్యత యున్నదని తేలినది.

చిత్తూరులో కాలేజీ ఏర్పాటు చేయడం అవసరం అని, అందుకు ప్రజలు, ప్రభుత్వమూ పూనుకోవాలనీ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

నూలు మిల్లు కార్మికుల కనీస వేతనాల కమిటీ కార్యక్రమం

హైదరాబాద్, మే 19

నూలు మిల్లులలో పనిచేసేవారికి కనీస వేతనాలు నిర్ణయించడానికని ప్రభుత్వం నియమించిన కమిటీ నిజామాబాదు మునిసిపల్ ట్రావెలర్స్ బంగళాలో ఈ నెల 26 వ తేదీ ఉదయం 8 గంటలకు సమావేశమవుతుంది.

ఆ తరువాత పట్టణంలోవున్న నూలు మిల్లులను ఈ కమిటీ చూస్తుంది. 27 వ తేదీ ఉదయం 9 గంటలకు ఈ కమిటీ సాక్ష్యాలను తీసుకొంటుంది.

ఈ నెల 29 వ తేదీన కమిటీ గుంటూరులోని పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్షన్ బంగళాలో ఉదయం 9 గంటలకు సమావేశమవుతుంది. ఆ తరువాత పట్టణంలోని నూలు మిల్లులను కమిటీ సభ్యులు పరిశీలించుతారు. అదే రోజున సాయంత్రం 3 గంటలకు గుంటూరులోని ఫ్యాక్టరీల రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసులో కమిటీ సమావేశమై సాక్ష్యాలను స్వీకరిస్తుంది.

(పి. టి.)

గోవా జైలునుండి గైతోండె విడుదల

అయిదేండ్ల డిటెన్షన్ అనంతరం

న్యూఢిల్లీ, మే 19

గత అయిదేండ్లుగా డిటెన్షన్‌లో వున్న గోవా రాజకీయనాయకుడైన శ్రీ డా. పి. గైతోండెను జైలు నుండి పోర్చుగీసు ప్రభుత్వం విడుదల చేసినట్లు నేడిక్కడ గోవా సమాచార కేంద్రం నుండి తెలియవచ్చింది.

1954-జూన్ 17 వ తేదీన అరెస్టు చేయబడిన 22 మందిలో గైతోండె ఒకరు. వారికి ఎనిమిది సంవత్సరాల శిక్ష విధించి లిస్బన్ కోటలో డిటెయిన్ చేశారు. అప్పుడు డిటెయిన్ చేయబడినవారిలో ముగ్గురింకా డిటెన్షన్‌లో వున్నారు.

పంజాబులో ప్రభుత్వ వ్యాపారం ప్రారంభం

చండీగఢ్, మే 19

ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించే పథకాన్ని పంజాబులో ప్రవేశపెట్టారు.

ఒక లక్షా 20 వేల టన్నుల గోధుమలను సేకరించడానికి ప్రభుత్వం పూనుకొన్నది.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా తేలప్రోలు గ్రామములోని ఈ క్రింద కనపరచిన పనులకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 25-5-59 వ తేదీ సోమవారం సాయంత్రం 3 గంటల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం 3-30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే, లేక వారిచే నియమించబడు ప్రతినిధి ద్వారా టెండర్లు తెరువబడును. పాటకి రు 5/- చొప్పున ధరావతు చెల్లించవలెను. ధరావతులేని టెండర్లు నిరాకరించబడును. మిగతా వివరములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

పని వివరము

(1) పంచాయితీ మార్కెట్‌స్థలములో 6 షాపులు నిర్మాణం, ఎస్టిమేటు మొత్తం రు 930/- (2) 1 రబ్బిష్ రోడ్డు వేయుట, ఎస్టిమేటు మొత్తం రు 2270/- (3) 3 మట్టిరోడ్లు వేయుట, ఎస్టిమేటు మొత్తం రు 1990 (4) రోడ్డు: మాలపల్లిలోని మెయిన్ బజారుకు రబ్బిష్ రోడ్డు వేయుట ఎస్టిమేటు మొత్తం రు 1600/- (5) 10 ఆర్. సి. సిమెంటు బెంచిస్ సప్లయి చేయుట (కాంట్రాక్టు ద్వారా).

(సం) గుంటక పుల్లారెడ్డి

ప్రెసిడెంటు,

కార్యనిర్వాహక అధికారి ఇన్‌ఛార్జి,

పంచాయితీ ఆఫీసు, తేలప్రోలు,

16-5-59.



పొలాలు, పండ్లతోటలు, టీ తోటలు, మరియు మీ పొలము లలో ఒత్తుగా మందులను చల్లి చీడ పురుగులను నశింపజేయండి.

వాస్ప స్ప్రే పంపు

ఉపయోగించుట ద్వారా యీ కార్యాన్ని మీరు ఉత్తమముగా చేయగలరు.

Wasp SPRAY PUMPS

పెద్ద పొలములకు లేక చిన్న గార్డెన్ కు సరిపోవు మోడల్సు లభించును.

సేల్సు, స్పేర్సు & ఎక్స్‌పర్టు సర్వీసు:

వాటర్ సప్లయి స్పెషలిస్ట్సు ప్రైవేట్ లిమిటెడ్.,

45. తంబుచెట్టివీధి

పో. బా. నెం. 1707, మద్రాస్-1.

ఆంధ్రలో సహకార పంచదార ఫ్యాక్టరీలు

1960-61 సీజనులోనే ఉత్పత్తి ప్రారంభిస్తాయని రాష్ట్రమంత్రి ప్రకటన

హైదరాబాదు, మే 19

1960-61 సీజనులో రాష్ట్రంలో [illegible] సహకార పంచదార ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభిస్తాయని ఆంధ్రప్రదేశ్ సహకారమంత్రి శ్రీ [illegible] పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

ఫ్యాక్టరీల నిర్మాణానికి కయ్యే ఖర్చు [illegible] సూక్ష్మ పరిశీలనకు వచ్చేందుకై ఢిల్లీలో ఏర్పడిన "సంప్రదింపుల సంఘం" సమావేశానికి సహకారసంఘాల రిజిస్ట్రార్, పోచంపాడు, అనకాపల్లి సహకార పంచదార ఫ్యాక్టరీల ప్రతినిధులు హాజరై వారి నివేదిక తెలియజేశారు. ఈ విషయాల పై పరిశీలన జరిపి, నివేదిక సమర్పించడానికి "సంప్రదింపుల సంఘం" వారు ఒక ఉపసంఘాన్ని నియమించారని చెప్పారు. నివేదిక వెలువడే ఈ మధ్యకాలంలో పోచంపాడు, అనకాపల్లి రెండు సహకార ఫ్యాక్టరీలకు కేంద్ర ఆహారమంత్రి ప్రోత్సాహం [illegible], ఇవి 1960-61 సంవత్సరం సీజనులో ఉత్పత్తి ప్రారంభించగలవని శ్రీ [illegible] చెప్పారు.

'విశాలాంధ్ర విలేఖరి' యింకా ఈ క్రింది విషయాలు తెలుసుకున్నారు:

పై రెండు చక్కెర ఫ్యాక్టరీల నిర్మాణానికి అవసరమైన యంత్రాలను దిగుమతి చేసుకోడానికి అవసరమైన విదేశీ మారక ద్రవ్యాన్ని కేటాయించడానికి కేంద్రం అంగీకరించింది.

బొంబాయిలోని [illegible] పంచదార ఫ్యాక్టరీల నిర్మాణానికి ఎంత ఖర్చు అయిందీ పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించారని, వివిధ భాగాల నిర్మాణంతో పాటు, మొత్తం ఫ్యాక్టరీ అంతటికయ్యే ఖర్చువిషయమై ఈ కమిటీ నివేదిక సమర్పిస్తుందని కూడా తెలుస్తున్నది.

క్రుశ్చేవ్‌తో భారత ప్రతినిధివర్గం భేటీ

మాస్కో, మే 19

భారత ఉక్కు గనుల మంత్రి శ్రీ సర్దార్ స్వరణ్‌సింగ్ [illegible] మంత్రి శ్రీ మనూభాయి షా సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్‌ను క్రెమ్లిన్ భవనంలో కలుసుకొని సంభాషించినట్లు 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది.

సోవియట్ ప్రభుత్వ విదేశ ఆర్థిక సంబంధాలసమితి అధ్యక్షుడుకూడా ఈ సంభాషణల్లో పాల్గొన్నారు.

బల్గేరియా - భారత దేశాలమధ్య వర్తక ఒడంబడిక

వియన్నా, మే 19

బల్గేరియా ప్రజారిపబ్లిక్ భారత దేశాలమధ్య ఒక వర్తక ఒడంబడిక కుదిరినట్లు సోఫియా రేడియో నేడు ప్రకటించింది.

ఈ నూతన ఒడంబడికవల్ల ఉభయ దేశాల మధ్య వస్తు మార్పిడికి ఎక్కువగా అవకాశం ఏర్పడుతుంది.



గజ్జి, దురదలు, ఇతర చర్మ వ్యాధులు నివారించును
బిజన్ ఆయింట్‌మెంటు
[illegible]
జండూ ఫార్మసూటికల్ వర్క్సు లిమిటెడ్,
[illegible], బొంబాయి-28.

మెహతాబ్ మంత్రివర్గం రాజీనామా

గవర్నర్ ఆమోదం

కటక్, మే 19

ఒరిస్సాలోని డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ నాయకత్వాన గల కాంగ్రెసు మంత్రివర్గం దాఖలుచేసిన రాజీనామాను గవర్నర్ అంగీకరించారు. నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసేవరకుండిందిగా డాక్టర్ మెహతాబ్‌ను ఆయన కోరారు.

పూరీలోని రాజభవనంనుండి వెలువడిన పత్రికా ప్రకటనలో ఈ విషయం వుంది.

ఇక్కడికి 60 మైళ్ళదూరంలో వున్న పూరీలో ప్రస్తుతం గవర్నర్ మకాం చేశారు.

డాక్టర్ మెహతాబ్ గతరాత్రి గవర్నరును కలుసుకొని తన మంత్రివర్గ రాజీనామాను దాఖలు చేశారు.

నూతన మంత్రివర్గం ఏర్పాటయేవరకూ డాక్టర్ మెహతాబ్ మంత్రివర్గాన్ని కొనసాగించవలసిందిగా ఆయన కోరారు.

ఢిల్లీలో రాష్ట్రపతితో నంబూద్రిపాద్ భేటీ

కేరళ పరిస్థితులను గురించి వివరణ

న్యూఢిల్లీ, మే 19

ఇక్కడికి వచ్చిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను, ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకొని కేరళ [illegible] ఏర్పడిన పరిస్థితులను గురించి వివరించారు.

ఆ తరువాత శ్రీ నంబూద్రిపాద్ వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేంద్ర హోంశాఖ మంత్రి పండిత పంత్‌ను సందర్శించారు.

శ్రీ నంబూద్రిపాద్ ఆహారమంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్‌ను కూడా కలుసుకొన్నారు. కేరళలో ఆహారపరిస్థితిని గురించి ఆయనకు వివరించారు.

రేపు ప్రధానమంత్రిని కలుసుకొని మాట్లాడిన తరువాత శ్రీ నంబూద్రిపాద్ తిరువనంతపురానికి బయలుదేరి వెళతారు.

స్కూళ్ల-మూసివేత ఉద్యమం

కేరళ ప్రభుత్వ ప్రకటన

తిరువనంతపురం, మే 19

రాష్ట్రంలోని సాధారణ జీవితాన్ని అల్లకల్లోలం చేసే ప్రతివాదం ఏ వైపునుండి [illegible] ప్రభుత్వం [illegible] అని కేరళ ప్రభుత్వం నేడు ప్రకటన చేసింది.

[illegible] స్కూళ్లను మూసివేసే ఉద్యమాన్ని గురించి, ప్రస్తావిస్తూ, ఒకవేళ అట్టి కార్యక్రమం అమలులో పెట్టినట్లయితే, ఆ ఉద్యమాన్ని ఏవిధంగా [illegible] ప్రభుత్వం [illegible] ప్రభుత్వం తన ప్రకటనలో [illegible] చేసింది.

[illegible]

ఈ కార్యక్రమ సంబంధించిన [illegible] విషయాన్ని ప్రభుత్వం [illegible] ఆ ప్రకటనలో [illegible]

* * *

మైసూరురాష్ట్రంలో ధాన్యసేకరణ కార్యక్రమం వాదాపు సమాప్తం చెందినదనీ, సేకరించడానికి ధాన్యం లేదనీ మైసూరు ముఖ్యమంత్రి చెప్పారు.

ఉత్తర ఇరాక్‌లో కొత్త తిరుగుబాటు

అణచివేసినట్లు వెల్లడి

[illegible], మే 19

ఉత్తర ఇరాక్‌లోని టర్కీ, ఇరాన్ సరిహద్దు సమీపంలోని బ్రాడూస్ట్ ప్రాంతంలో తలెత్తిన విద్రోహుల తిరుగుబాటును [illegible] సైన్యాలూ, పోలీసులూ, వాయుదళాలూ [illegible] అణచివేశారని ఇరాక్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ఇత్తిహాద్ ఎల్ షాబ్" నిన్న ప్రకటించింది.

సామ్రాజ్యవాదుల ఆదేశానుసారం [illegible] విద్రోహుల మూక ఆ ప్రాంతంలో తిరుగుబాటు లేపి అక్కడి పోలీసు స్థావరాలపై దాడి చేసినట్లు ఆ పత్రిక తెల్పింది.

తిరుగుబాటుదార్లు [illegible] ఆ ప్రాంతానికి [illegible] ఇరాక్ రిపబ్లిక్ సైన్యాలూ, పోలీసులూ, వాయుదళాలూ హుటాహుటిని తిరుగుబాటు ప్రాంతానికి వచ్చి [illegible] తిరుగుబాటును అణచివేశారని, కొంతమంది తిరుగుబాటుదార్లు ఇరాన్‌కు పారిపోయారని ఆ పత్రిక వ్రాసింది.

ఆంధ్ర పంచాయితీ సమితుల బిల్లుపై సెలెక్టుకమిటీ సమావేశం

హైదరాబాద్, మే 19

1958 ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల బిల్లుకు సంబంధించిన ఆంధ్ర శాసనసభ సంయుక్త సెలెక్టుసంఘం సమావేశం మే 26వ తేదీ ఉదయం 11 గంటలకు శాసనసభ భవనాల్లోని సెలెక్టుసంఘ గదిలో జరుగుతుంది. (వి. వి)

శాన్‌ఫ్రాన్సిస్కోలో శిఖరాగ్ర సమావేశం

కూడదని డిగోల్ పట్టుదల

జెనీవా, మే 19

శాన్‌ఫ్రాన్సిస్కోలో శిఖరాగ్ర సమావేశం జరగడం తన కిష్టంలేదని ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ ఇక్కడ జరుగుతున్న అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశ చర్చల్లో పాల్గొంటున్న పశ్చిమ దేశాల ప్రతినిధులకు తెలియజేసినట్లు ఇక్కడ విశ్వసనీయ వర్గాలవారు తెలుపుతున్నారు.

శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో శిఖరాగ్ర సమావేశం జరుగకూడదన్నదానికి డిగోల్ మూడు కారణాలు తెలిపారని ఈ వర్గాలు వెల్లడించాయి.

1. శిఖరాగ్ర సమావేశం తటస్థ ప్రాంతంలో జరగాలి.

2. ఈ సమావేశం ప్రధానంగా యూరప్ సమస్యలకు సంబంధించినది కాబట్టి దానిని యూరప్‌లోనే జరపాలి.

3. శాన్‌ఫ్రాన్సిస్కో (ఐరాస పరిషత్) లోనే ఈసమావేశం జరిగిన [illegible] అది సోవియట్‌కు ప్రచార సాధన కాగలదు.

శిఖరాగ్ర సమావేశానికి జెనీవా గాని వియన్నా గాని అనువైన ప్రదేశం అని డిగోల్ అభిప్రాయపడినట్లుకూడ ఈ వార్తలు చెపుతున్నాయి.

ఆఫ్ఘన్ ప్రధానికి క్రుశ్చేవ్ విందు

మాస్కో, మే 19

సోవియట్ ప్రభుత్వ అతిథిగా ప్రస్తుతం మాస్కోలో వున్న ఆఫ్ఘన్ ప్రధాని మహమ్మద్ దావూద్‌ఖాన్ గౌరవార్థం క్రుశ్చేవ్ నేడు క్రెమ్లిన్ భవనంలో విందు చేశారు. ఆ తరువాత ఇద్దరూ కలిసి బాలే (నృత్యనాటకం) చూడడానికి వెళ్ళారు.

దావూద్‌ఖాన్ సోవియట్‌లో [illegible] అంటారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో పంటలకు మిడతల దండు వలన చాల నష్టం కలుగుతున్నదనీ, దీనిని నిర్మూలించేందుకు తోడ్పడ వలసిందనీ ఆఫ్ఘన్ ప్రభుత్వం కోరిన వెంటనే, అందుకు సంబంధించిన [illegible] సోవియట్‌నుండి కాబూల్ చేరుకొని [illegible] వార్త వెలువడింది.

ఆఫ్ఘనిస్థాన్‌లో ఉత్తరాది ప్రాంతాలలోని ఈ మిడతల దండుల ఉత్పత్తి స్థావరాలను కనిపెట్టి, వాటిని నిర్మూలించడంలో సోవియట్ సిబ్బంది విజయం సాధించిందని యీ వార్త తెలుపుతూంది.

పంచాయితీ ఎన్నికలు:

సూర్యాపేట తాలూకాలో కమ్యూనిస్టుల విజయాలు

సూర్యాపేట, మే 20

సూర్యాపేట తాలూకాలోని ఈ క్రింది గ్రామ పంచాయితీ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు అత్యధిక ఓట్ల మెజారిటీలతో నెగ్గారు. ఈ గ్రామాలలో కాంగ్రెసు వారికి డిపాజిట్లు గల్లంతు అయినాయి.

పార్టీ గెలుపొందిన గ్రామాలలో అభ్యర్థులపేర్లు ఇవి:

తాటిపాముల: శ్రీయుతులు [illegible] వెంకటరెడ్డి, జాలకొండయ్య, [illegible] రాములు.

[illegible]: శ్రీయుతులు [illegible] అంతయ్య, అంజటి వీరయ్య, వీరయ్య, కావుల కొండయ్య, మంగూరు పుల్లయ్య, [illegible] సర్వయ్య.

[illegible]: శ్రీయుతులు [illegible] రంగయ్య, [illegible] అచ్చయ్య, [illegible] వీరబోయిన నర్సయ్య, [illegible] నరసింహారెడ్డి.

[illegible]: శ్రీయుతులు యిరుకుళ్ల పుల్లయ్య, పోతరాజు లాలయ్య, [illegible] సాయిలు, [illegible] లక్ష్మమ్మ.

అంతారం: శ్రీయుతులు [illegible] రామచంద్రు, సత్యానందం, అవిలయ్య, [illegible] వెంకయ్య.

గుండెపురి: శ్రీయుతులు పూసల రామస్వామి, కొమ్ము గోపయ్య, [illegible] సర్వయ్య.

[illegible]పాడులో 5 స్థానాలు, ఆడివేములలో 7 స్థానాలు, [illegible]లో 3 స్థానాలు, కోడూరులో 4 స్థానాలు, సంఘంలో 2 స్థానాలు, చిల్పకుంటలో 5 స్థానాలు గెల్చుకొన్నారు.

[illegible] స్థానాలకు పోటీ లేకుండానే ఎన్నికయ్యారు. ఐదు గ్రామాలలో 18 స్థానాలకు కాంగ్రెసువారు పోటీ పెట్టారు.

[illegible]పురం పంచాయితీలో నాలుగు స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ పోటీ లేకుండా గెలిచింది. రెండుస్థానాలకు కాంగ్రెసు పోటీచేసింది. [illegible] గ్రామంలో నాలుగు స్థానాలకు [illegible] పోటీలేకుండా [illegible]. ఒక సీటుకు పోటీచేసింది. ఈ పోటీలో [illegible] మెజారిటీతో కమ్యూనిస్టు అభ్యర్థి గెలిచారు.

ఎన్నికల ఫలితాలు ప్రకటించిన [illegible] ఆ గ్రామ లావుణీభూముల [illegible] జప్తు [illegible] తీసుకొని వెళ్ళారు.

పులిమామిడి పంచాయితీ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు నాలుగు సీట్లకు నిలబడ్డారు. [illegible] రెండు సీట్లకు స్వతంత్రులను బలపర్చాలని నిశ్చయించుకొన్నారు. కమ్యూనిస్టు అభ్యర్థి ఒకరు పోటీలేకుండా గెలుపొందారు. భూస్వామి పక్షంవారు [illegible] చేసి పోటీ లేకుండా రెండుసీట్లు పొందారు.

వరంగల్ తాలూకాలో

ధర్మసాగరం మే 20

వరంగల్ తాలూకా ధర్మసాగరం ఫిర్కా పంచాయితీ ఎన్నికల ఫలితాలు ప్రకటింపబడ్డాయి.

దేవునూరు గ్రామంలో ఆరు సీట్లు వున్నాయి. మూడు కమ్యూనిస్టులు, మూడు కాంగ్రెసు వారు గెలుపొందారు.

సోమదేవరపల్లి గ్రామంలో 6 సీట్లు వున్నాయి. ఐదుగురు కమ్యూనిస్టులు, ఒక కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందారు. ఇద్దరు కాంగ్రెసు వారు డిపాజిట్లు కోల్పోయారు.

[illegible]పల్లి గ్రామంలో 6 సీట్లు వున్నాయి. 5గురు కాంగ్రెసు, ఒక కమ్యూనిస్టు గెలుపొందారు.

ముప్పారం గ్రామంలో 6 సీట్లు వున్నాయి. 5గురు కమ్యూనిస్టులు, కమ్యూనిస్టులు బలపరిచిన స్వతంత్రుడు ఒకరు గెలుపొందారు.

ఎల్కుర్తి గ్రామంలో ఎనిమిది సీట్లు వున్నాయి. ఆరు సీట్లను కమ్యూనిస్టు పార్టీ పోటీలేకుండా గెలుపొందారు. పోటీ జరిగిన రెండు సీట్లలో ఒకటి కమ్యూనిస్టు, మరొకటి కాంగ్రెసు గెలుచుకొన్నారు. కమ్యూనిస్టు అభ్యర్థి ఒక పెద్ద భూస్వామిని ఓడించారు.

భువనగిరి తాలూకాలో

కమ్యూనిస్టు పార్టీ ఘన విజయం

భువనగిరి, మే 20

భువనగిరి తాలూకా సోమారం, కాపారం పంచాయితీ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ ఘనవిజయం పొందింది.

సోమారం, పంచాయితీలో మొత్తం 8 సీట్లు వున్నాయి ఒక సీటు ఖాళీగా వుంది. 3 సీట్లు కమ్యూనిస్టు పార్టీకి పోటీ లేకుండా వచ్చాయి మిగిలిన నాలుగు సీట్లకు పోటీ జరిగింది. మూడు సీట్లు కమ్యూనిస్టు పార్టీకి, ఒకటి కాంగ్రెసుకు వచ్చాయి.

పోటీలో గెలుపొందిన కమ్యూనిస్టులు: శ్రీ [illegible] సోమయ్య, శ్రీ [illegible] రెడ్డి, శ్రీ కీలర లింగారెడ్డి.

కాపారం గ్రామంలో మొత్తం 8 సీట్లు వున్నాయి ఒకసీటు ఖాళీగా వుంది 3 సీట్లు పోటీ లేకుండా కమ్యూనిస్టు పార్టీ గెల్చుకున్నది 4 సీట్లకు పోటీ జరిగింది. మూడు సీట్లు కమ్యూనిస్టు పార్టీకి, ఒకటి కాంగ్రెసుకు వచ్చాయి.

పోటీలో గెలుపొందిన కమ్యూనిస్టులు: శ్రీ పి. చెన్నారెడ్డి, శ్రీ [illegible] మల్లయ్య, శ్రీ చిర్ర రామిరెడ్డి.

ఇబ్రహీంపట్నం తాలూకాలో

ఇబ్రహీంపట్నం, మే 18

ఇబ్రహీంపట్నం తాలూకాయందలి కొత్త గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం ఎన్నికలు ప్రకటించింది. ఎనిమిది పంచాయితీలకు కమ్యూనిస్టు అభ్యర్థులు నిలబడ్డారు. కమ్యూనిస్టు అభ్యర్థులు ఐదు గ్రామాలలో 26

మానుకోట తాలూకాలో కమ్యూనిస్టు విజయాలు

మానుకోట, మే 18

మానుకోట తాలూకా వివిధగ్రామ పంచాయితీ ఎన్నికల్లో, ఈ క్రింద వివరించిన విధంగా కమ్యూనిస్టుపార్టీ విజయాలను సాధించింది.

రామాపురం: ఇద్దరు కమ్యూనిస్టు అభ్యర్థులు, కమ్యూనిస్టుపార్టీ బలపరిచిన వారొకరు నెగ్గారు.

కంబాలపల్లి: మూడుస్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు, మిగతా మూడు స్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ బలపరిచిన అభ్యర్థులు నెగ్గారు. ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు ధరావతులను కోల్పోయారు.

[illegible]పురం: 5 స్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు, మరో స్థానంలో కమ్యూనిస్టుపార్టీ బలపర్చిన అభ్యర్థి నెగ్గారు.

[illegible]కొండ: రెండు స్థానాలు కమ్యూనిస్టుపార్టీకి వచ్చాయి. మిగతా స్థానాల్లో స్వతంత్రులు నెగ్గారు.

[illegible]: మూడుస్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు నెగ్గారు. ఒక స్థానంలో స్వతంత్రుడు నెగ్గారు.

కోమటిపల్లి: మొత్తం 6 స్థానాల్లో కమ్యూనిస్టు అభ్యర్థులే నెగ్గారు.

శ్రీ రామమూర్తిగారి అమరావతి సందర్శనం

గుంటూరు, మే 18

తమిళనాడు - కార్మిక నాయకులు శ్రీ పి. రామమూర్తిగారు [illegible] ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభకు గుంటూరువచ్చిన సందర్భంలో ఈ నెల 17వ తేదీ సాయంత్రం అమరావతి వచ్చి బౌద్ధ శిల్పావశేషాలను సందర్శించారు. తిరిగి వెళ్తున్న సందర్భంలో శ్రీ రామమూర్తిగారికి 'లాం' గ్రామంలో ఆతిథ్య మివ్వబడింది.

నెహ్రూ-నాజర్-టిటో సమావేశం

శిఖరాగ్ర సమావేశానికి ముందు జరగాలని భారత ప్రభుత్వానికి అరబ్ రిపబ్లిక్ సూచన

కైరో, మే 19

ప్రాచ్యపశ్చిమ రాజ్యాల మధ్య శిఖరాగ్ర సమావేశం జరగడానికి ముందుగానే, నెహ్రూ - నాజర్ - టిటోలతో ఒక సమావేశం జరగడం అవసరమని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తోందని యిక్కడి అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఆస్ట్రియా-యుగోస్లావియాసరిహద్దు [illegible] ప్రాంతంలో ఇటీవలనే అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి మహమ్మద్ ఫౌజీ యుగోస్లావియా విదేశాంగమంత్రితో రహస్య సమావేశం ఒకటి జరిపారు. ఫౌజీ నిన్న యిక్కడ భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూను కలుసుకొని పై విషయాన్ని గూర్చి అరబ్ రిపబ్లిక్ అభిప్రాయాన్ని తెలియ[illegible]

ఈ [illegible] భారత-అరబ్ రిపబ్లిక్ - యుగోస్లావియా అధినేతలమధ్య [illegible] సమావేశాన్నొకదాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు, ఈసమావేశం టిటోవి [illegible] బ్రియోనీదీవిలో జరుగనున్నట్లు కూడా తెలుస్తోంది.

[illegible] పొగాకు కార్మికుల సమ్మె

[illegible], మే 20

గుంటూరుజిల్లా [illegible] గ్రామంలోని [illegible] పొగాకు కంపెనీ కార్మికులు నిన్నటినుండి సమ్మె చేస్తున్నారు.

యజమానులు తమ గోడౌన్సులో సరుకును నిల్వవుంచి యీ కంపెనీలో వున్న 700 మంది కార్మికులలో 300 మందికి పని వుందని మిగతా 400 మందికి పనిలేదని చెప్పారు. అందరికి పనివుందని, అలా చూపించాలని కార్మికులందరూ నిన్నటినుండి సమ్మె చేస్తున్నారు. [illegible] కంపెనీ లేబరు ఆఫీసరును కార్మికసంఘ ప్రతినిధులు కలుసుకొని రాజీప్రయత్నాలు జరిపారు. సమస్యను సంప్రదింపులద్వారా సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని కార్మిక ప్రతినిధులు ఎంత ప్రయత్నించినా యజమానులు మొండి వైఖరి అవలంబించారు.

పశ్చిమజర్మనీ విదేశాంగ మంత్రివాదన

పారిస్, మే 1[illegible]

యావత్తు జర్మనీ భవిష్యత్తునుండి బెర్లిన్ సమస్య విడదీయరానిదని పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి డాక్టర్ బ్రెంటానో ఫిగారో ఇంటర్వ్యూలో అన్నారు.

జర్మనీ, పశ్చిమ బెర్లిన్, అందుకు సంబంధించిన ఇతర సమస్యలన్నీ ఒక దానినుండి ఒకటి విడదీయరానివి ఇవన్నీ ఒకదానికొకటి పెనవేసుకొని వున్న సమస్యలే. జర్మనీ భవిష్యత్తు సమస్యను పరిష్కరించనిదే ఇతర సమస్యల పరిష్కారమున్నదని [illegible] న్నారు.

ఊరేగింపులు, సభలపై నిషేధాజ్ఞలు

హుజూరునగరు, మే 20

హుజూరునగరు తాలూకాలో 1959 జూన్ 10వ తేదీ వరకు గ్రామాలలో ఎవరూకూడా లైసెన్సు పొందకుండా ఊరేగింపులుగానీ, బహిరంగ సభలుగానీ జరుపరాదని ఆజ్ఞలు జారీచేయబడ్డాయి.

పంచాయితీ ఎన్నికలలో శాంతి భద్రతలకు భంగం కలుగకుండా ఈ చర్య తీసుకొన్నట్లు అధికారులు చెబుతున్నారు.

గజపల్లి తాలూకాలో

సిద్ధిపేట, మే 18

మెదక్‌జిల్లా గజపల్లి తాలూకా, దుబ్బాక ఫిర్కాలో యీ క్రింది గ్రామాల్లో పంచాయితీ ఎన్నికలు జరిగాయి.

[illegible] గ్రామంలో ఒక స్థానానికి పోటీ జరిగింది. ఆపోటీలో కమ్యూనిస్టు అభ్యర్థి రాజయ్య నెగ్గారు.

వెంకటాయపల్లిలో ఒక స్థానానికి జరిగిన పోటీలో, కమ్యూనిస్టు అభ్యర్థి చంద్రయ్యగారు నెగ్గారు.

ఇస్లాంపురంలో మూడు స్థానాలకు పోటీ జరిగింది రెండు స్థానాల్లో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీరాములు కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ లింగారెడ్డి నెగ్గారు.

[illegible]లో మూడు స్థానాలకు పోటీ జరిగింది రెండు స్థానాలు కమ్యూనిస్టుపార్టీకి వచ్చాయి.

* * *

బొంబాయిరేవుకు సంబంధించిన అగ్నిమాపకదళానికి చెందిన రెండు వందలమంది సమ్మె చేస్తున్నారు. రెండవ రోజుకూడ సమ్మె సాగుతోంది.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సహకారఉద్యమానికి ప్రోత్సాహం

హైదరాబాద్ మే 19

సహకార ఉద్యమ నిర్వహణ సూత్రాలకూ సహకార ఉద్యమానికి ప్రోత్సాహమివ్వడానికీ విశ్వవిద్యాలయ స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకై ఒక ప్రాతిపదికను ఏర్పాటు చేసేందుకు, ఒక ఉద్యోగస్థానాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు ఏర్పాటు చేశారు.

ఈ ఉద్యోగస్థానానికి, బ్యాంకులు విరాళాలిచ్చాయి. ఆ ఉద్యోగానికి అర్హతలున్న వారి కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. (వి. వి)

హైదరాబాద్ స్టేట్ సహకార బ్యాంకు సిబ్బంది సమ్మెవాయిదా

హైదరాబాద్, మే 19

ఈనెలాఖరులోగా వారి కోర్కెలను ఆలోచిస్తామని మేనేజిమెంటు హామీ యిచ్చినదానిపై హైదరాబాద్ స్టేట్ సహకార బ్యాంకు సిబ్బంది సమ్మెను జూన్ 8 వరకూ వాయిదా వేయడానికి నిర్ణయించింది.

అసిస్టెంటు, లేబరు కమీషనరు చేసిన ప్రయత్నాలపై జరిగిన సంయుక్త సంప్రదింపులనంతరం ఈనిర్ణయం జరిగింది. (వి. వి)



మే 23 నుండి
విజయవాడ-అలంకార్‌లో
శతదినోత్సవాలు జరుపుకున్న
బి ఏ యస్ ప్రొడక్షన్సువారి
చెంచులక్ష్మి
నిర్మాత & దర్శకుడు:
బి. ఎ. సుబ్బారావు
నాగేశ్వరరావు, అంజలి,
రేలంగి, రంగారావు,
సంధ్య, ఇ. వి. సరోజ, [illegible],
గుమ్మడి (గెస్టు)
*
సంగీతం:
రాజేశ్వరరావు
నవయుగ

విశాలాంధ్ర అంతటా
విజయవంతమైన 7 వ వారం



"ఈ పాపమంతా నాదీ - నాచేతులు మంచివికావు చిన్న పుటినుంచి ఈ చేతులలో ఎత్తి పెంచాను."—

"గొడ్రాలికి ఈ ఆనందం కూడా ఎందుకని, భగవంతుడు చిన్నచూపు చూశాడు"— !

—అన్నపూర్ణ

[illegible] విజయవాడ.